

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు గౌస్ దేశాయ్, నారాయణ

జీతం మూరెడు.. పని బారెడు

- గ్రామ రెవెన్యూ సహాయకులకు పేస్కేలు అమలు చేయాలి
- జీతం పెంచి జీవితాల్లో వెలుగు నింపండి - ప్రభుత్వానికి గ్రామ సేవకుల మొర

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

గ్రామంలో మనిషి పుట్టుక నుండి చనిపోయే వరకు జరిగే ప్రతి ఒక్క కార్యక్రమం గ్రామ సేవకులే చేయాలి. తరతరాలుగా గ్రామాల్లో వంశపారంపర్యంగా గ్రామ సేవకులుగా పనిచేస్తున్న వారి జీవితాల్లో వెలుగు మాత్రం నింపడం లేదు. గ్రామంలో పుట్టినా, గిట్టినావారే రాసుకోవాలి. అలాగే పంటల నమోదు కార్యక్రమం, ఏ అధికారి వచ్చినా వారికి సమాచారం ఇస్తూ సేవలందించే కార్యక్రమాలు చేస్తుంటారు. అనాథ శవం చనిపోయిన వారే కాపలా ఉండాలి. వీరు కేవలం రూ 10,500 లు జీతం ఇస్తూ 24 గంటలూ ప్రభుత్వం పని చేయించుకుంటుంది. గ్రామ రెవెన్యూ అధికారికి సహాయకులుగా ఎల్లప్పుడూ ఉండాలి. వారికి తెలంగాణ ప్రభుత్వం తరహాలో పదవ తరగతి పాస్ అయిన వారికి రూ. 19 వేలు, ఇంటర్ పాస్ అయిన వారికి రూ.22 వేలు, డిగ్రీ పాసైనవారికి రూ.25వేల ఇవ్వాలని గ్రామ రెవెన్యూ సహయకుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్నాలు నిరాహార దీక్షలు వినతి పత్రాలు ఇచ్చిన ప్రభుత్వం ఏమాత్రము స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పే స్కేల్ అమలు చేయాలి

- ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షులు అంజి

గ్రామ సేవకుల సేవలను గుర్తించి పేస్కేల్‌ను అమలు చేసి వారి జీవితాల్లో వెలుగు నింపాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విఆర్ఎలకు గత ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.6500 నుండి రూ.10,500 వరకు జీతం పెంచారు. టిఎ రూ.50 నుండి రూ.100 పెరిగింది. డిఎ రూ.100 నుండి రూ.300 పెంచారు. ఇంటర్మీడియట్ క్వాలిఫికేషన్ మీద గ్రేడ్ వన్ ప్రమోషన్ ఇచ్చి 45 రోజులు సర్వే ట్రైనింగ్ ఇచ్చే వారు. ఈ ప్రభుత్వం వచ్చాక టిఎ, డిఎలు తొలగించి ఒక్కొక్క ఒక్కో విఆర్ఎతో రూ.19,200 రికవరీ చేశారు. రికవరీ కట్టని మండలాలకు ట్రెజరీ అధికారులు నాలుగైదు నెలలయినా జీతాలు పెట్టకుండా వేధించిన రోజులు ఉన్నాయి. పండగపూట రోజుల కూడా కుటుంబాలు పస్తులు ఉన్న రోజులున్నాయి. రికవరీ కడితేనే జీతాలు పెడుతూన్నారు. కర్నూలు ఉమ్మడి జిల్లాలో రూ.ఒక కోటి 54 లక్షలకు పైగా ట్రెజరీ అధికారులు కట్టించుకున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక గ్రేడ్ 2 విఆర్ఒ, సిపిటి పరీక్ష పాస్ కావాలి. డిగ్రీ అర్హత ఉండాలి అనే షరతులు పెడుతున్నారు. గత ప్రభుత్వం పెంచిన రూ.10,500 విఆర్ఎలు కొనసాగుతున్నారు. టిఎ,డిఎలు రికవరీ కట్టకపోతే జీతాలు పెట్టడం లేదని, రాష్ట్ర మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చినా స్పందించలేదు. ట్రెజరరీ అధికారులకు రికవరీ చేసిన మండల విఆర్ఎలకు వారికి మాత్రమే జీతాలు పెట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తెలంగాణ ప్రభుత్వం విఆర్ఎలకు పేస్కల్ చేసింది. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా విఆర్ఎలకు పేస్కేలు అమలు చేయాలి. 55 సంవత్సరాలు పైబడిన వారింట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. పరీక్ష లేకుండా ఇంటర్మీడియట్ మీద గ్రేడ్ వన్ విఆర్ఒ ప్రమోషన్ ఇవ్వాలని రాష్ట్ర సంఘం పిలుపుమేరకు నిరాహార దీక్షలు కూడా చేశాం. అయిన ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- అమీనా బేగం, కలుగొట్ల

తాను డిగ్రీ వరకు చదువుకున్నాను. నామినీగా ఎనిమిది సంవత్సరాలుగా పనిచేస్తున్న, రీ సర్వే, బిఎల్ఒ పనులను చేస్తున్నాం .టిఎ, డిఎలు ఇవ్వాలి. విద్యార్హతను బట్టి విఆర్ఎలను రెగ్యులర్ చేయాలి.

చాలీచాలని జీతంతో జీవనం గడుపుతున్నాం

- అశోక్, ఆలూరు మండలం పెద్ద హోతూరు

మా గ్రామంలో వారసత్వంగా గత ఎనిమిది సంవత్సరాలుగా పనిచేస్తూ సంఘంలో పత్తికొండ డివిజన్ కార్యదర్శిగా పనిచేస్తున్నా చాలీచాలని జీతంతో జీవితం గడుపుతున్నాను. ఏ అధికారి వచ్చినా గ్రామంలో 24 గంటలు అందుబాటులో ఉండాలి.కనీస వేతనంగా రూ.26,000 ఇచ్చి ఆదుకోవాలి.

తెలంగాణ తరహాలో జీతాలు ఇవ్వాలి

- పెద్ద సుంకన్న ,పసుపుల రుద్రవరం

తెలంగాణ తరహాలో విఆర్ఎలకు వేతనాలు చెల్లించాలి. తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని మాట ఇచ్చిన జగన్ మాటను నిలబెట్టుకోని గ్రామ సేవకుల జీవితాలను వెలుగు నింపాలి.

అర్హతలను బట్టి పదోన్నతులు కల్పించాలి

కె. శ్రీనివాసులు కర్నూలు మండలం పడిదెంపాడు

విఆర్ఎలకు విద్యా అర్హతలను బట్టి పదోన్నతులు కల్పించాలి. మా తండ్రి ద్వారా వంశపారంపర్యంగా వచ్చిన ఉద్యోగం 2014 నుండి చేస్తున్నాను. గ్రామాల్లో సేవలు చేసే గ్రామ సహాయకుల సేవలను గుర్తించి ప్రభుత్వం అర్హతలను బట్టి వాచ్‌మెన్, అటెండర్, విఆర్ఒ లాంటి అర్హతలను కల్పించి జీతాలు పెంచాలి. పాత పద్ధతిలోనే గ్రేడ్ వన్

సదుపాయాలను సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కర్నూలు హార్ట్ ఫౌండేషన్‌లో ఉన్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆకాక్షించారు. నగరంలోని ఏ.క్యాంపులో ఉన్న కర్నూలు హార్ట్ ఫౌండేషన్ భవనానికి లిఫ్ట్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు హార్ట్ ఫౌండేషన్ భవనంలో ఏర్పాటు చేసిన జిమ్, మొదటి అంతస్తులో అవగాహన తరగతుల కోసం ఏర్పాటు చేసిన హాల్, రెండవ అంతస్తులో ఉన్న యోగ సెంటర్, మూడవ అంతస్తులో ఇండోర్ గేమ్స్, షటిల్ కోర్టులను జిల్లా కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏ జిల్లాలో లేని విధంగా కర్నూలులో హార్ట్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినందున స్థానిక ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉందని అన్నారు. ఇంకా ఈ సంస్థ ద్వారా వృద్ధులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు లిఫ్ట్ ఏర్పాటు చేయడానికి శంకుస్థాపన చేశామన్నారు. అదే విధంగా ఈ హార్ట్ ఫౌండేషన్ నందు ప్రతి నెల మొదటి ఆదివారం వివిధ ఆరోగ్య అంశాలపై అవగాహన తరగతులు నిర్వహిస్తారని, సంబంధిత అవగాహన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కర్నూలు హార్ట్ ఫౌండేషన్ సెక్రటరీ డాక్టర్ చంద్రశేఖర్, హార్ట్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో పురోగతి పెంచాలి: ఏ మండలాల్లో కూడా జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు జీరో పురోగతి ఉండకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీఓ లు, హౌసింగ్ ఇంజనీర్లు,

లిఫ్ట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన కలెక్టర్, అధికారులు

ఎంఇఒ లు తదితరులతో హౌసింగ్, గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో తదితర అంశాలపై కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు..కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాల రోజువారి లక్ష్యాలను ఖచ్చితంగా సాధించాలని హౌసింగ్ ఎఇ, ఎంపిడిఒ లను ఆదేశించారు. బిలో బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి బేస్మెంట్ లెవెల్ స్థాయి వరకు జీరో పురోగతి నమోదు చేసిన కృష్ణగిరి మండలం ఎంపిడిఒతో మాట్లాడుతూ ఇచ్చిన లక్ష్యాలు తక్కువ ఉన్నప్పటికీ కూడా జీరో పురోగతి నమోదు చేశారన్నారు. పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని లేదంటే చర్యలు తప్పవని ఆదేశించారు. అదే విధంగా నిర్దేశించిన లక్ష్యాలు తక్కువ ఉన్నప్పటికీ కూడా బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి కంప్లీషన్ స్థాయికి హాలహర్వి, ఆదోని అర్బన్, నందవరం మండలాలు జీరో పురోగతి నమోదు చేశారన్నారు నిర్లక్ష్యం విడనాడి నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చివరి దశలో ఉన్న ఇళ్ళ నిర్మాణాలను ఆగస్టు 25 నాటికి 100 శాతం పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రాస్ ఎన్‌రోల్మెంట్ రేషియో కి సంబంధించి వాలంటీర్ల ద్వారా చేపడుతున్న 5 నుండి 18 ఏళ్ల విద్యార్థుల సర్వే 100 శాతం పూర్తి చేయాలని నిన్న టెలి కాన్ఫరెన్స్‌లో చెప్పామని అయినా కూడా మంత్రాలయం, పెద్దకడబూరు, కర్నూలు అర్బన్, గూడూరు 100 శాతం సర్వే పూర్తి కాలేదని, వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

చెరువు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి

- కర్నూలు ఆర్‌డిఒకు సిపిఎం వినతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గూడూరు మండలం పెంచికలపాడు, కె.నాగలాపురం గ్రామాల మధ్య ఉన్న చెరువు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కర్నూలు ఆర్‌డిఒ హరిప్రసాద్‌ను గౌస్ దేశాయ్ , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి. నారాయణ కలిసి వినతి పత్రం సమర్పించారు. తెంచిన చెరువు కట్ట మరమ్మతులు చేసి నిర్మాణం చేయాలని, ఎటువంటి ఆధారం లేకుండా పనులు చేసిన కంపెనీ యాజమాన్యంపై కేసులు పెట్టాలన్నారు. ఇంత జరుగుతున్న స్పందించని విఆర్ఒ కృష్ణారెడ్డిని సస్పెండ్ చేయాలన్నారు. గూడూరు మండలం పెంచికలపాడు కె. నాగలాపురం గ్రామాల మధ్య ఉన్న చెరువు అనేక సంవత్సరాలుగా ఆ రెండు గ్రామాల ప్రజలకు తాగు సాగునీరుకు ఉపయోగకరంగా ఉందన్నారు. వర్షాలు సక్రమంగా కురిస్తే చెరువు ఆయకట్టు కింద దాదాపు 80 ఎకరాలకు నీరు అందుతుందన్నారు. రెండు గ్రామాల మధ్య మనుషులకు పశువులకు తాగునీరుకి ఎంతో ఉపయోగకరంగా ఉందని అలాంటి చెరువును కొంతమంది ఆక్రమించి అన్యాక్రాంతం చేస్తున్నారన్నారు. చెరువులో ఆరు మాసాలు నీళ్లు ఉంటాయి నీళ్లు లేని సందర్భంగా జొన్న కొర్రలాంటి పంటలు వేసుకుని గ్రామ ప్రజలు జీవించేవారన్నారు. ఇప్పుడు చెరువు ప్రైవేటు వ్యక్తులు గాలి మరల ఫ్యాన్ కంపెనీకి లీజుకు ఇచ్చారన్నారు. కంపెనీ యాజమాన్యం చెరువు కట్టలు తెంచి ఎర్ర మట్టి గ్రావెల్ తవ్వేప్రయత్నం చేశారన్నారు. సిపిఎం పార్టీ బృందంగా మేము వెళ్లి పరిశీలన చేసిన తర్వాత వీఆర్వోకి, మండల తహశీల్దార్ సమాచారం ఇస్తే సరియైన స్పందన లేదన్నారు. గ్రామ ప్రజలతో అక్కడ జరిగే పనులను అడ్డుకునే ప్రయత్నం చేస్తే అప్పుడు విఆర్ఒ అనుమతి ఉందని వాట్సాప్‌లో పెడతామని ఇంతవరకు కంపెనీ వాళ్ళు పెట్టలేదన్నారు. కంపెనీ వారికి ఎవరు అనుమతిచ్చారని, ఆధారం కూడా లేకుండా అక్కడ టిప్పర్లు జెసిబిలు పనులు చేస్తుంటే విఆర్ఒ కృష్ణారెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారన్నారని ప్రశ్నించారు. చెరువు కట్టను తెంచిన ఎందుకు స్పందించలేదన్నారు. ఈ విషయం పట్ల తహశీల్దార్, విఆర్ఒ అలసత్వం వహించడం తగదన్నారు. వెంటనే వీరిద్దరని సస్పెండ్ చేయాలని వారు కోరారు.

చీకట్లో పల్లెలు...

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో అప్రకటిత విద్యుత్తు కోతలు పెరిగిపోయాయి. రాత్రి వేళ కరెంట్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు నిలిపివేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. డిమాండ్ మేరకు ఉత్పత్తి లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇష్టానుసారం సరఫరా ఆపేస్తున్నారు. అత్యంవసర లోడ్ రిలీఫ్ పేరిట గంటల తరబడి కోతలు విధిస్తుండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. నిద్రలేని రాత్రిళ్లు గడపాల్సి వస్తోం దని గ్రామీణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సాధారణంగా 13 నుంచి 14 మిలి యన్ యూనిట్ల విద్యుత్తు విని యోగం జరుగుతోంది. 640 మెగా వాట్ల డిమాండ్ ఉంటోంది. వర్షా కాలం ప్రారంభమై రెండు నెలలు గడిచినా ఆశించినంత వర్షపాతం నమోదు కాలేదు. గత నెలలో మూడు రోజుల పాటు కురిసిన వర్షాలు మినహా ఉమ్మడి జిల్లాలో ఎక్కడా భారీ వర్షాలు కురవలేదు. ఇదే సమయంలో ఎండల తీవ్రత కూడా అధికంగానే ఉంది. దీంతో ప్రస్తుతం జిల్లాలో విద్యుత్తు విని యోగం వేసవిలో ఉన్నట్లే ఉంది. సాయంత్రం 6 గంటల నుంచి గృహ, వాణిజ్య వినియోగం ఎక్కు వగా ఉంటోంది. కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలో సాయంత్రం 7.30 నుంచి అర్ధరాత్రి 12 గంటల మధ్య 750 మెగావాట్ల డిమాండ్ ఉన్నట్లు విద్యుత్తు శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ సమయంలోనే సరఫరా లోటు ఏర్పడి గ్రామాల్లో కోతలకు కారణం అవుతోంది.ఎడా పెడా విద్యుత్తు కోతలతో గ్రామీణులు అల్లాడుతున్నారు. సాయంత్రం వేళల్లో కోతలు విధి స్తుండటంతో పలు గ్రామాల్లో ప్రజలు సబ్ స్టేషన్లను ముట్టడిస్తున్నారు.

జలాశయాలకు తగ్గిన వరద...

జిల్లాలో జలాశయాలకు వరద నీటి ప్రవాహం తగ్గుతోంది. శ్రీశైలం జలాశయానికి చుక్క నీరు కూడా పై నుండి వచ్చి చేరడం లేదు. కర్ణాటకలోని తుంగభద్ర జలాశయానికి కూడా వరద నీటి ప్రవాహం స్వల్పంగా ఉంది. ఎగువన వర్షాలు కురవకపోవడంతో ఇన్ ఫ్లో చాలా తక్కువగా ఉంటోంది.

దేహ ధారుఢ్య పరీక్షల ఏర్పాట్లను పరిశీలించిన ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఎస్‌ఎపి క్యాంపు మైదానాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి

పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయల సీమ జోన్‌కు సంబంధించి ఎస్ఐ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 25 నుండి దేహదారుఢ్య పరీక్షలను నిర్వహించ నున్నారు. ఈ సంధర్బంగా శనివారం కర్నూలు ఎపిఎస్‌పి 2వ బెటాలియన్‌లో జిల్లా ఎస్‌పి జి కృష్ణ కాంత్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసు అధికారులకు పలు సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు. దేహ దారుఢ్య పరీక్షల దగ్గర ఎలాంటి పొంాపాట్లకు తావు లేకుండా సాంకేతిక పరిజ్ఞానంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వెరిఫికేషన్ కోసం ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలని ఎస్‌పి తెలిపారు. అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ టి.సర్కార్, ఎఆర్ అడిషనల్ ఎస్‌పి జి.నాగబాబు, డిఎస్‌పిలు విజయ శేఖర్, యుగంధర్ బాబు, కృష్ణమోహన్ , రవికిరణ్, డిపిఒ ఎఒ సురేష్ బాబు, సిఐలు, ఆర్ఐలు ఉన్నారు.

లలిత జ్యువెల్లర్స్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ సంజీవ్‌కుమార్, ఎమ్మెల్యే కాటసాని దంపతులు టిజి.వెంకటేష్, మేయర్ బివై.రామయ్య , ఎండి కిరణ్

కర్నూలులో లలిత జ్యువెల్లర్స్ ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు మేడం కాంపౌండ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన 'లలిత జ్యువెల్లర్స్' షోరూంను శనివారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఎంపీ సంజీవ్‌కుమార్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. వారు రిబ్బన్ కట్ చేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి లలితా జ్యువెల్లర్స్ నూతన షో రూమ్‌ను కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కాటసాని ఉమామహేశ్వరమ్మ లాంఛనంగా ప్రారంభించారు. కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ.హాఫీజ్ ఖాన్ ,రాజ్యసభ మాజీ సభ్యులు టిజి.వెంకటేష్, కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య ,డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక ,వార్డ్ కార్పొరేటర్ విజయలక్ష్మి, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.కిరణ్ కుమార్ మాట్లాడుతూ దక్షిణభారతదేశం వ్యాప్తంగా మా సేవలు విస్తృతం చేయాలనుకుంటున్నామని చెప్పారు. కర్నూలు, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఎక్కువ స్థాయిలో ప్రజలు మా ఇతర షోరూంలకు వచ్చి నగలు కొన్నారన్నారు. అందుకే ఇక్కడ కొత్త షోరూంను ప్రారంభించామని తెలిపారు.

సీమ రైతులకు నీటి కష్టాలు : బిటి నాయుడు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడిచినా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని జలాశయాలు మాధవవరం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, గాజులదిన్నె ప్రాజెక్టు, పులికనుమ, గురురాఘవేంద్ర, వెలుగోడు, గోరుకల్లు, అవుకు, శ్రీశైలం, పోతిరెడ్డిపాడు, గండికోట, లు అడుగంటిపోయాయని కర్నూలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి.నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరువుతో తల్లడిల్లే రాయలసీమలోని ప్రజలకు తాగునీటి ముప్పుపొంచి ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు ఇఎసి సిఫారస్ చేయడంతో రాయలసీమ రైతులకు తీరని అన్యాయం జరుగుతుంద ఆయన తెలిపారు. శ్రీశైలం జలాశయంలో 820 అడుగుల నుండి ఈ నీటిని ఎత్తిపోసే ఈ పథకం పూర్తి అయితే రాయలసీమకు సాగునీరు అసాధ్యమని తెలిపారు. శ్రీశైలం జలాశయానికి వరద నీరు చేరుకోగానే వచ్చిన వీటిని వచ్చినట్లే ఎత్తిపోస్తే రాయలసీమ రైతుల కంటిలో రక్తదారలు ఖాయమని పేర్కొన్నారు. 2 టిఎంసిలు ఎత్తిపోసుకోవడానికి చేసిన

రాయలసీమ ఎత్తిపోతల పథకాలపై తెలంగాణా ప్రభుత్వం ఎన్‌జిటి (జాతీయ హరిత ట్రిబ్యునల్)లో కేసువేయగా పనులు ఎక్కడికక్కడే ఆపివేశారన్నారు. ఎజిటిలో సమర్ధవాదనలు ఎపి తరుపున వినిపించలేదని అన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విఫలమైందని ఆరోపించారు. దీనికి నైతిక భాద్యత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వహించాలని ఆయన డిమాండ్ చేశారు. సీమకు సాగునీరందాలంటే తుంగభద్రపై గుండ్రేవుల నిర్మాణమే పరిష్కారమన్నారు. క్రిష్ణానది వరద జలాలు తగ్గిపోయి, తక్కువ రోజులలో ఎక్కువ నీరు తీసుకోవాల్సిన లక్ష్యంతో " రాయలసీమ దుర్భిక్ష నివారణ కమిషన్ (ఆర్‌డిఎంసి) పేరుతో హడావిడి చేశారని అన్నారు. ఇందులో భాగంగా శ్రీశైలం జలాశయంలోని 820 అడుగుల మట్టంలో రోజుకు 3 టిఎంసిల నీటిని ఎత్తిపోసుకునేలా రాయలసీమ ఎత్తిపోతల పథకాలకు రూ. 3278 కోట్లు ఆగస్టు 2020లో పనులకు శ్రీకారం చుట్టారు. సంగమేశ్వరం దగ్గర కష్ణా వరద జలాలను ఎత్తిపోసి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దిగువన ఎస్ఆర్ఎంసి కాలువలో పోయాలని నిర్ణయించారు. దీనిపై తెలంగాణా ప్రభుత్వం ఎన్ఆర్‌జిటికి ఫిర్యాదుచేసిందని అన్నారు. సరయిన అవగాహన లేక పనులు ఆపారన్నారు. కెసి కెనాల్ కింద 2.35 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకకరించారని, బచావత్ అవార్డు ప్రకారం 31.45 టిఎంసిల నికర జలాల వాటా ఉందని, అయితే ఆ నీ టిని నింపుకోవడానికి జలాశయాలు లేవన్నారు. తుంగభద్ర నీరు క్రిష్ణానదిలో కలువకుండా సుంకేసుల బ్యారేజీ ఎగువన గుండ్రేవుల జలాశయం నిర్మాణం జరిగితే 20 టిఎంసిల నీటిని నిలువచేసుకునే అవకావం ఉందని తెలిపారు. ఒక్క ఎత్తిపోతల పథకం లేకుండా గ్రావిటి ద్వారా నీటిని మళ్లించవచ్చుని, అయితే అవగాహన లేని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గుండ్రవుల ప్రాజెక్టును అంతర్రాష్ట్ర వ్యవహారమని ఆటకెక్కించారని అన్నారు.

క్రీడాభివద్ధికి కృషి చేయాలి

రాజ్యసభ మాజీ సభ్యులు టిజి. వెంకటేష్

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్

క్రీడాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృతంగా కృషి చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు టిజి వెంకటేష్ వ్యాఖ్యానించారు. శనివారం కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ అవుట్ డోర్ స్టేడియంలో 8వ రాష్ట్రస్థాయి ఆట్యా..పాట్యా పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యంగా బావించి విద్యార్థులను క్రీడాకారులుగా రాణించాలని కోరారు. క్రీడలు, చదువు రెండు కళ్ళ వంటివని అన్నారు. క్రీడాభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సౌకర్యాలు కల్పించి చక్కగా తీర్చిదిద్ది క్రీడాకారులకు అనువుగా మలచాలన్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కెజె రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విస్తరించడం గర్వించదగ్గ విషయమన్నారు. అభివృద్ధికి తమ వంతు సహకరిస్తామన్నారు. ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్‌శర్మ, న్యాయవాది శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యానికి క్రీడలు అవసరమని సూచించారు. అనంతరం శాంతికి చిహ్నంగా టిజి.వెంకటేష్‌తో కలిసి శాంతికపోతాలను ఎగురవేసి జేజేలు పలికారు. రాష్ట్ర ఆట్యాపాట్యా అసోసియేషన్ సిఇఒ ఆర్‌డి.ప్రసాద్, సంఘం అధ్యక్షులు బి.రామాంజనేయులు, అసోసియేషన్ ప్రతినిధులు నాగరత్నమయ్య పవన్ కుమార్, సంఘ ప్రతినిధులు శ్రీనివాసులు, గంగాధర్, విజయకుమార్, చిన్న సుంకన్న, సురేంద్ర, సూర్యచంద్ర, నాగేశ్వరరావు వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రీడా కారులకు జ్ఞాపికను అందజేస్తున్న టివెంకటేష్, డాక్టర్ శంకర్‌శర్మ

మంత్రి సురేష్‌కు పూలబొకేను అందజేస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, శ్రీనివాసరావు

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి -కర్నూలు క్రైమ్

రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ.హాఫీస్ ఖాన్, పలువురు వైసిపి నాయకులు ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని శాలువా, పూల బొకేతో సన్మానించారు. సీనియర్ నాయకులు కెవి సుబ్బారెడ్డి, వైసిపి నగర అధ్యక్షులు సిట్ర సత్యనారాయణమ్మ, మునిసిపల్ స్టాండింగ్ కమిటీ మెంబర్ నగరూరు శ్రీనివాసరావు, కైప పద్మలత రెడ్డి, వైసిపి డాక్టర్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆదిమూలం సతీష్ పాల్గొన్నారు.

ఎత్తిపోతల పంపుహౌస్ ప్రారంభం

ప్రజాశక్తి- సి బెళగల్ : కృష్ణదొడ్డి ఎత్తిపోతల పథకం సీజన్ సాగులో కోసం పంపుహౌస్ దగ్గర ఇఇ శైలేశ్వర్ ఆదేశానుసారం డిఇ సుబ్బారాయుడు ,గ్రామ పెద్దలు, రైతులు శనివారం ప్రారంభం చేశారు. నదిలో నీటి జలాలు తక్కు వగా ఉన్నాయని వర్షాలతో ఎగువ, దిగువ జలాలు పెరిగాక ఆఆ ఆదే శాల మేరకు సాగులకు నీరు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయా పంటల సాగుకు సన్నాహాలు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఎఇ సూర్యప్రకాష్, గ్రామపెద్దలు,రైతులు సోమేశ్వర్‌రెడ్డి,తిమ్మప్ప,నరసిం హులు, ఎంపిటిసిలుదిన్నేబాబు,గంపరాజు,నారాయణ,వెంకట్రాముడు పాల్గొ న్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి- సి బెళగల్ :

మండలంలోని యనగండ్లలో అప్పుల బాధతో రైతు కృష్ణదేవరాయలు (53) పొలంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్నారు. పోలీసులవివరాల ప్రకారం.. ఏటేటా చేసిన అప్పులు పెరిగాయి. దిగుబడి రాక, గిట్టుబాటు లేక సుమారు రూ.10 లక్షలు అప్పులు చేశారు. కుటుంబీకులు ఇటీవల సుగ్గికని వెళ్లి చేసుకున్న సంపాదనతో కొంత అప్పు తీర్చారు. మిగిలిన రూ.5 లక్షలు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నారు. భార్య రంగమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ పీరయ్య కేసును దర్యాప్తు చేస్తున్నారు.

హోరాహోరీ పోటీ

- వైసిపి మద్దతుదారుడు పెద్ద నరసప్ప విజయం

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని బదినేహాల్ గ్రామంలో హోరాహోరీగా సాగిన సర్పంచి ఉప ఎన్నికల్లో వైసిపి మద్దతు దారుడు పెద్ద నరసప్ప ఘన విజయం సాధించారు. శనివారం జరిగిన ఎన్నికల్లో 3,177 ఓట్లకు గాను 2,128 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైసిపి మద్దతుదారుడు పెద్ద నరసప్పకు 1,186 ఓట్లు రాగా, టిడిపి మద్దతుదారుడు హెచ్.వీరేష్ కు 799 ఓట్లు వచ్చాయి. చెల్లని ఓట్లు 99, నోటా 44 ఓటర్లు వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జనార్ధన్ తెలిపారు. పెద్ద నరసప్ప 387 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. వైసిపి నాయకులు నాకేష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రవీంద్ర రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, ప్రసన్న కుమార్ గౌడ్ మాట్లాడారు. గ్రామస్తులకు అభినందనలు తెలిపారు. ఎన్నికల అధికారి జనార్ధన్, ఎంపిడిఒ సుబ్బరాజులు ధ్రువీకరణ పత్రం అందజేశారు.

భారీ బందోబస్తు : బదినేహాల్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. డీఎస్పీ సీతారామయ్య, సిఐ ఎరిషావలీ, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మరో ముగ్గురు ఎస్ఐలు, 160 మంది పోలీసులు, కానిస్టేబుళ్లు బందోబస్తు నిర్వహించారు.

రౌడూరు వార్డు మెంబర్‌గా లింగమ్మ విజయం

మండలంలోని రౌడూరు 6వ వార్డుకు జరిగిన ఎన్నికల్లో చాకలి లింగమ్మ విజయం సాధించారు. ఎన్నికల్లో 166 ఓట్లకు గాను 122 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. చాకలి లింగమ్మకు 84 ఓట్లు రాగా, మంగలి వీరేష్‌కు 28 ఓట్లు వచ్చాయి. 9 ఓట్లు చెల్లనివిగా, ఒక ఓటు నోటాకు వేశారు. 56 ఓట్ల మెజార్టీతో చాకలి లింగమ్మ విజయం సాధించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శోభారాణి ధ్రువీకరణ పత్రం అందజేశారు. వైసిపి మద్దతుదారులు చాకలి లింగమ్మ గెలుపొందడంతో వైసిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. వైసిపి నాయకులు సుధాకర్ రెడ్డి, సోమిరెడ్డి, పాండు రంగారెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

మంత్రాలయం మండలంలోని 52 బసాపురం 3వ వార్డు సభ్యులు కమ్మరి లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో 3వ వార్డు సభ్యులు కమ్మరి సుజాత అనారోగ్యంతో మృతి చెందారు. ఈ స్థానానికి ప్రస్తుతం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి నేతృత్వంలో ఆ స్థానానికి కమ్మరి లక్ష్మి నామినేషన్ వేశారు. ప్రత్యర్థిగా ఈ స్థానానికి ఎవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో వార్డు స్థానం ఏకగ్రీవమైంది. కమ్మరి లక్ష్మికి శనివారం స్టేజ్-1 రిటర్నింగ్ ఆఫీసర్ ప్రభావతి ధ్రువీకరణ పత్రం అందజేశారు. సర్పంచి రాఘవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి దేవి ఉన్నారు. **హోళగుంద** మండలంలోని చిన్నహ్యాట, మడ్డిలింగదల్లి గ్రామాల్లో జరిగిన వార్డు సభ్యుల ఉప ఎన్నికలో ఒకటి టిడిపి గెలుపొందగా, ఒకటి వైసిపి గెలుపొందింది. చిన్నహ్యాట పంచాయతీలో టిడిపి బలపరిచిన అభ్యర్థి సి.హెచ్.మంగమ్మ గెలుపొందగా మడ్డిలింగదల్లి గ్రామంలో వైసిపి బలపరిచిన గోపులమ్మ గెలుపొందారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు గెలపొందినట్లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు, హోళగుంద ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. **దేవనకొండ** మండలంలోని పి.కోటకొండ 1వ వార్డు మెంబర్‌గా స్వతంత్ర అభ్యర్థి మునగాల జయసుధ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పంచాయతీ కార్యదర్శి సుంకన్న శనివారం తెలిపారు. జయసుధ భర్త మునగాల లక్ష్మణ స్వామితో కలిసి ధ్రువీకరణపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కోట్ల చక్రపాణిరెడ్డి ఆశీర్వాదంతో 1వ వార్డు మెంబర్‌గా నిలిచిన తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు కెబి.నర్సి, వంకాయల కేశవ, గురుకు చంటి, మూగి మాధవస్వామి పాల్గొన్నారు. **పెద్దకడబూరు** మండలంలోని కల్లుకుంట, గంగులపాడు గ్రామాల్లో రెండు వార్డు మెంబర్లకు జరిగిన ఉప ఎన్నికల్లో వైసిపి హవా కొనసాగింది. కల్లుకుంట గ్రామంలో 11వ వార్డు మెంబర్‌కు జరిగిన ఉప ఎన్నికల్లో 224 ఓట్లు, గంగులపాడులో 5వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో 145 ఓట్లు పోలయ్యాయి. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. రెండు చోట్ల అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిలు బలపరిచిన అభ్యర్థుల మధ్య పోటీ సాగింది. మధ్యాహ్నం 2 గంటలకు కల్లుకుంటలో స్టేజ్-2 అధికారి సాయికుమార్, గంగులపాడులో స్టేజ్-2 అధికారి సువర్ణల సునియం ఆధ్వర్యంలో కౌంటింగ్ మొదలైంది. కల్లుకుంటలో వైసిపి బలపరిచిన సుజాత 22 ఓట్ల మెజార్టీతో టిడిపి అభ్యర్థి మాణిక్యమ్మపై విజయం సాధించారు. సిపిఎం బలపరిచిన రాణెమ్మకు 13 ఓట్లు వచ్చాయి. గంగులపాడులో వైసిపి అభ్యర్థి ముంతాజ్ ఒక్క ఓటుతో టిడిపి అభ్యర్థి లక్ష్మీపై విజయం సాధించారు. అంతకుముందు టిడిపి లీగల్ సెల్ తాలూకా అధ్యక్షులు బాబురావు, టిడిపి నాయకులు సోమన్న, రాఘవేంద్ర స్వామి, హనుమేష్ స్వామి, సోమన్న, అంపయ్యలు రీ కౌంటింగ్ చేపట్టాలని కేంద్రం వద్ద ఎస్ఐ మహేష్ కుమార్‌తో వాగ్వాదానికి దిగారు. చెల్లని ఓటుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. చెల్లని ఓటు టిడిపి బలపరిచిన లక్ష్మీదేనని వాదించారు. స్టేజ్-2 అధికారి సువర్ణల సునియం టిడిపి నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెల్లని ఓటును ప్రెస్‌కు విడుదల చేశారు. అవసరమైతే చెల్లని ఓటుపై అప్పీల్‌కు వెళ్తామని టిడిపి లీగల్ సెల్ తాలూకా అధ్యక్షులు బాబురావు స్పష్టం చేశారు.

వైసిపి సంబరాలు : కల్లుకుంట, గంగులపాడు గ్రామాల్లో వైసిపి అభ్యర్థులు విజయం సాధించడంతో వైసిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. కల్లుకుంటలో విజయం సాధించిన సుజాతతో కలిసి వైసిపి నాయకులు సత్యగౌడ్, నరసింగప్ప, ఉచ్చీరప్ప, తిక్కన్న, విజయ్ కుమార్‌లు డప్పులతో గ్రామ పురవీధుల గుండా భారీ ఊరేగింపుతో సంబరాలు జరుపుకున్నారు. గంగులపాడులో విజయం సాధించిన ముంతాజ్‌తో కలిసి కౌంటింగ్ కేంద్రం నుంచి వైసిపి నాయకులు పూజారి ఈరన్న, ఎంకప్ప స్వామి, రమేష్, గుంటి రమేష్, సోమన్న వైసిపి జెండాతో డప్పులతో ఊరేగుతూ సంబరాలు జరుపుకున్నారు.

వైసిపిపై వ్యతిరేకత స్పష్టం : టిడిపి

ప్రజాశక్తి - ఆదోనిరూరల్

సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

అధికార పార్టీ వైసిపి పట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని వార్డు మెంబర్ల విజయంతో నాంది పలికామని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి పేర్కొన్నారు. శనివారం ఆదోని టిడిపి కార్యాలయం ముందు బాణసంచా పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో శనివారం వెలువడిన వార్డు మెంబర్ల ఎన్నికల్లో టిడిపి బలపరిచిన ఇద్దరు వార్డు మెంబర్లు గెలిచారని తెలిపారు. పెద్దతుంబలం వార్డు మెంబర్ ఆంజనేయ 80, బసాపురం గ్రామంలో వార్డు మెంబర్ జ్యోతి 39 ఓట్ల మెజార్టీతో వైసిపి అభ్యర్థులపై గెలిచారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మీనాక్షి నాయుడును గెలిపించుకుంటామన్నారు. బసాపురం నాయకులు రామస్వామి మాట్లాడుతూ... ఇచ్చిన హామీలను నెరవేర్చామని ప్రగల్భాలు పలుకుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు బుద్ధారెడ్డి, బసవ, తిమ్మప్ప, మాబాష, సుబ్బు, అయ్యన్న, రామకృష్ణ ఉన్నారు.

'వాహన సవరణ బిల్లు రద్దు చేయాలి'

ప్రజాశక్తి - ఆదోని

వాహన సవరణ బిల్లును రద్దు చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ కోరారు. శనివారం ఆదోని సుందరయ్య భవన్‌లో అధ్యక్షులు హనుమంతు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 16, 17న కర్నూలులో జరిగే ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర వర్క్ షాపును జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.ఈరన్న, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.తిప్పన్న, పిఎస్.గోపాల్, మండల కార్యదర్శి బి.వీరారెడ్డి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగంలో పని చేస్తున్న డ్రైవర్లు, క్లీనర్లకు ఎలాంటి సౌకర్యాలూ కల్పించడం లేదని విమర్శించారు. రవాణా రంగంలో పని చేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పింఛను సౌకర్యం కల్పించాలని కోరారు. సెప్టెంబర్ 16, 17న కర్నూలు నగరంలో రాష్ట్ర వర్క్ షాపు నిర్వహించి రవాణా రంగంలో పనిచేస్తున్న ఆటో, లారీ, స్కూల్ బస్సులు, లైట్ వెహికల్స్ డ్రైవర్లు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆటో యూనియన్ పట్టణ కార్యదర్శి జి.మనోహర్, నాయకులు గోవిందు, ఈరన్న, లోకేష్, రాము, గోపాల్, యూసుఫ్ ఉన్నారు.

అభిమానం గొప్పదని నిరూపించారు

- వైసిపి నాయకులు నకేష్ రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

మాట్లాడుతున్న వైసిపి నాయకులు నకేష్ రెడ్డి

బదినేహాల్ గ్రామ ఉప ఎన్నికల్లో అభిమానం గొప్పదని ప్రజలు నిరూపించారని వైసిపి నాయకులు నకేష్ రెడ్డి తెలిపారు. శనివారం జరిగిన ఉప ఎన్నికలో వైసిపి మద్దతుదారుడు పెద్ద నరసప్ప 387 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి నాయకులు ఓట్ల కోసం డబ్బులు పంపిణీ చేసినా ప్రజలు తమపై అభిమానం చూపి మంచి మెజార్టీతో గెలిపించారని తెలిపారు. తమ కుటుంబంపై గ్రామస్తులు చూపిన అభిమానం వెలకట్టలేనిదని పేర్కొన్నారు. టిడిపి నాయకుల్లాగా తానూ డబ్బులు పంచి ఉంటే టిడిపికి డిపాజిట్ కూడా దక్కేది కాదన్నారు. తాను అలా చేయకుండా ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్నానన్నారు. ప్రజలు తమ వైపే ఉన్నారనడానికి ఈ ఎన్నికలే నిదర్శనమన్నారు.

తిక్కారెడ్డికి తిక్కపట్టింది : టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డికి తిక్కపట్టిందని, అందుకే తిక్క తిక్క పనులు చేస్తున్నారని నకేష్ రెడ్డి విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల మద్దతు పొందాలి కానీ, డబ్బు ఆశ చూపి ఓట్లు వేయించుకోవాలని అనుకోవడం తిక్క ఆలోచన అని అభివర్ణించారు. ఈ ఉప ఎన్నిక ఆయనకు మంత్రాలయం టికెట్ దక్కకుండా చేస్తోందని తెలిపారు. లక్ష్మిరెడ్డి, రవీంద్రారెడ్డి, మాబుసాబ్, ప్రసన్న గౌడ్ పాల్గొన్నారు.

ఔషధ మొక్కలను సేంద్రీయ పద్ధతిలో సాగు చేయాలి

ప్రజాశక్తి - నందవరం

ఔషధ మొక్కలను సేంద్రీయ పద్ధతిలో సాగు చేయాలని, గోడౌన్ ఏర్పాటు చేశామని రాష్ట్ర ఔషధ, సుగంధ మొక్కల బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ కె.అశోక్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన పొనకలదిన్నె గ్రామంలో చరణ్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో రూ.20 లక్షలతో నిర్మించిన గోడౌన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అశ్వగంధ, అలోవేర, సుగంధ, నిమ్మగడ్డి, రూషాగడ్డి, సిట్రోనెల్ల, నన్నారీ తదితర ఔషధ మొక్కల వేర్లు, ఆకులు, కాండం, ఆయుర్వేద, యునానీ ఔషధాల తయారీలో వాడడం వల్ల డిమాండ్ ఉంటుందన్నారు. ఎంఎస్ఇ ఆర్టికల్చర్ కన్సల్టెన్సీ భ్రమరాంబ, ఎంఎస్ఇ అగ్రికల్చర్ కన్సల్టెన్సీ దీప్తి, సూపరింటెండెంట్ ప్రియాంక, చరణ్ రూరల్ డెవలప్‌మెంట్ సిబ్బంది శ్రీరాములు, గ్రామస్తులు తిమ్మప్ప, కొండన్న, వెంకటేశ్వర్లు, రామచంద్రారెడ్డి, నరసింహులు, గాంధీ, వెంకట్ రాముడు, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రజల ప్రభుత్వం వైసిపి

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్

ప్రజాశక్తి - హోళగుంద

ప్రజల ప్రభుత్వం వైసిపి అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. శనివారం మండలంలోని కోగలతోట గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా శ్రేయస్సు కోసమే వైసిపి ప్రభుత్వం పని చేస్తోందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ వస్తున్నారని తెలిపారు. మహిళలకు సామూహిక మురుగుదొడ్లు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సిసి రోడ్లు, డ్రెయినేజీల కోసం రూ.30 లక్షలు మంజూరు చేశారు. జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా ఆలూరు ఎస్ఐ డాక్టర్ నాయక్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. వైసిపి తాలూకా బాధ్యులు నారాయణస్వామి, మాజీ సర్పంచి వెంకటేష్, సర్పంచి నాగప్ప, వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా, ఎంపిపి తనయుడు ఈషా, వైసిపి నాయకులు శేషప్ప, ఎంపిటిసి ఉరుకుందప్ప, గుబ్బలి లక్ష్మయ్య పాల్గొన్నారు.

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE AT :: SANGAREDDY

M.V.O.P.NO. **166** OF **2019**

Between:
Atiya Begum & others,
…Claimants.
And
V.Ram Bau and others,
...Respondents.

To
V.Ram Babu S/o V.Marenna, aged: Major, Occ: Driver of Remix Lorry No.TS-08-UD-8006,R/o H.No.87, 1223/H, Revenue Colony, Kallur, Kurnool-518 002.

WHEREAS the claimants filed the above case, claiming compensation for the death of deceased in motor vehicle accident involving your vehicle against you and another. The case is posted to 08-09-2023 for your appearance. You are hereby required to appear on that day at 10.30 a.m. either in person or through pleader, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT //

G.GOVERDHAN REDDY,
Advocate,
District Court Complex.
Sangareddy-502 001.
Cell: 9491994642.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 143/2021.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
.... Disputant
And
V. CHANDRA SEKHAR & Others
...Opponents

1. V.Chandra Sekhar, S/o. V.Ramakrishna. Hindu aged about 39 years. Lab Technition Sri Gayatri Hospitail H.No:15-9R-15,Hazi Nagar,Nandhikotkur,Kurnool(Dt).
2. D.Kasim, S/o. D.Subhan, Muslim aged about 34 years. Police Constable-3135,Chippagiri,Kurnool(Dt) H.NO:B/A86,B.Comp,Kurnool(Dt).
3. Shaik.Masool, S/o. S.Khaja Muslim aged about 35 years. Police Constable-2920,Gudur,Kurnool H.NO:2-28,Pusuluru,Kalluru,Nayakallu,Kurnool(Dt).
4. V.Moulali, S/o. V.Maddileti Hindu aged about 34 years. He Is Working As A Fertilizers Shop Nandhikotkur H.NO:3-102.Diguvapadu Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 05-09-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 146/2021.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
.... Disputant
And
S. SOMANNA & Others
...Opponents

1. S.Somanna, S/o. S.Somanna. Hindu aged about 51 years. Head Master In M.P.P,School B.C,Colony,Kalluru (v)Kurnool H.No:1-87,Harijanavada Suknkesula(v)Kothakota Kurnool(Dt).
2. M.Chennaiah, S/o. M.Pullaiah, Hindu aged about 51 years. Head Master ,M.P.P,School,Peddatekur(v)Kalluru(m)Kurnool(Dt)H.NO:82/134-2Sreeu Nagar B.comp, Kalluru(v) Kurnool(Dt).
3. B.Samson, S/o.B.Sanjanna Hindu aged about 59 years.Post Graduate Teacher/ Telugu H.NO:40-581,STBC Compound Kurnool(Dt).
4. A.Vekatanna, S/o. A.Venkteswarlu Hindu aged about 48 years. S.A, Telugu H.NO:3-196,Vijaya Lakshmi Nagar-1, Near Santhosh Nager,Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 05-09-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 231/2021

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
M. VENKATESH & Others
...Opponents

1. M.Venkatesh S/o M.Sreenivasulu Hindu, aged about 29 years Self Employee NANDYAL H.No:10/3 Baba Nagar Kanala Nandyal Kurnool(Dt).
2. P.Venu Gopal S/o.P.Penchalaiah Hindu, aged about 53 years, Asst Techanical Officer SRBC Division Nandyal .H.No:29/178/54 SBI Nandyal Kurnool(Dt)
3. M.Nagendrudu S/o M,Sreenivasulu Hindu, aged about 31 years BPO Kapil chit funds Nandyal .H.No:Baba Nagar Kanala Nandyal Kurnool(Dt)
4. T.Karunakar S/o T.Asiva Hindu, aged about 40 years, Senior Asst APSPDCL Allagada kurnool (Dt) .H.No:25/394/d2 danialpuram Nandyal Kurnool(Dt)
5. M.Sreenivasulu S/o M.Ankaiah Hindu, aged about 29 years Farmer NANDYAL H.No:10/3 Baba Nagar Kanala Nandyal Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 5

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **05-09-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 151/2021.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
.... Disputant
And
S.K. MOHAMMAD SHAFI & Others
...Opponents

1. S.K. Mohammed Shafi, S/o. K.S.Fakruddin. Muslim aged about 36 years. K.S. Electronics & Home Applicances At Pathikonda. H.No:7/51, Mangali Veedi, Terubazar, Pathikonda, Kurnool (Dt).
2. K. Srinivasulu, S/o. K. Dasaiah, Hindu aged about 56 years. School Asst Telugu, Z.P.H.S. Johnnagiri. H.NO:15-50-3-1-2, Sri Ramula Peta, Pathikonda, Kurnool(Dt).
3. N. Ramakrishna, S/o. N.P.Kambayya Hindu aged about 44 years. Hostal Welfare Officer, At S.C.Hostal, Aspari, Kurnool. H.NO:15-58, Ramulapeta, Pathikonda, Kurnool (Dt).
4. P. Panduranga Raju, S/o. P.Subba Raju Hindu aged about 44 years. S.A. Physical Education. Z.P.H.S Johnnagiri H.NO:15-85B, Narasimha Reddy Nagar, Patikonda, Kurnool (Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for yourappearance in the said Court on the 05-09-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 152/2021.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
.... Disputant
And
KURUVA HUSSENAPPA & Others
...Opponents

1. K.Husenappa, S/o. K.Garjanna. Hindu aged about 54 years. Correrpondent Sri Krishna Devaraya High School, Adoni. H.No:1/25/1, Rayachoti Subbaiai Colony, Adoni, Kurnool(Dt).
2. K.Nirmala, W/o. K.Husenappa, Hindu aged about years. S.A, School M.P.U.P, School H.NO:1/25/1, Raichoti Subbaiah Colony, Adoni, Kurnool (Dt).
3. K.Anjanaiah S/o. K.Linganna Hindu aged about 52 years. S.A, Telugu Z.P.H.S, Waddegeri, Kurnool. H.NO:2-37/15, Thirupal Nagar, Adoni, Kurnool(Dt).
4. E.Narasish, S/o. E.Husenappa Hindu aged about 54 years. S.A.Hindi, Z.P.H.S, Alasandagutti, Adoni. H.NO:22/256, Ervan Pet, Near Venugopal Swami Temple, Adoni Kurnool (Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 05-09-2023 by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL
ARB. CLAIM PETITION No. 153/2021

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
N. SURENDRA BABU & Others
...Opponents

1. N.Surendra Babu, S/o.Munni Swamy. Hindu aged about 44 years. He Is Running With Finance Bussiness H.No:4-63, Harijanawada, Nagarur (V), Aspari (M), Kurnool(Dt).
2. B.P.Mangaiah, S/o. B.Chinna Sunkappa, Hindu aged about 47 years. He Is a S.G.Teacher At M.P.P.School, Alur (Dt), H.NO:3-446, Vadde Street, Alur, Kurnool (Dt).
3. N.Rajasekar, S/o. K.Muniswamy Hindu aged about 50 years. Asst Project Manager At Yemmiganur. H.NO:4-60, S.C. Colony, Nagarur(V) Aspari (M), Kurnool(Dt).
4. M.Fareed Khan , S/o. Shafiulla Khan Hindu aged about 43 years. Hee Is A Co-ordinator At Kosigi. H.NO:1/203/33, NGO Colony, Adoni, Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **05-09-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 139/2021.

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
.... Disputant
And
K. MADHU & Others
...Opponents

1. K.Madhu, S/o. K.Naganna. Hindu aged about 31 years. Auto Finance Business H.No:6-96,Police Colony ,B.Thandrapadu,Kurnool(Dt).
2. S.B.Subba Rao, S/o. S.B.Subbanna, Hindu aged about 44 years. Head Constable(spf) In rtf H.NO:18-8-27/F1,Madhura Nagar, Tirupathi. Chittor(Dt).
3. S.Narasimha Prasad, S/o. S.Narayana Hindu aged about 51 years. Record Asst In Z.P High Girls School Badvel H.NO:4/101,Nehru Nagar Jamalamadugu Kadappa(Dt).
4. T.Sudarshanam, S/o. Subba Rao Hindu aged about 59 years.Secondry Gdred Teacher In Mpps (Urdhu)Badvel H.NO:5-1-764,Sumitra Nagar Badvel Kadappa(Dt)
5. K.Naganna, S/o.K.Chenchu Nanganna Hindu aged about years. H.NO:6-96,Police Colony ,B.Thandrapadu,Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 5

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **05-09-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL
ARB. CLAIM PETITION No. 235/2021

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
D. VINAY & Others
...Opponents

1. D.Vinay S/o. D. Rama swamy Hindu, aged about 22 Asst Branch Manager, kapil chits funds Adoni, Kurnool. H.No:373/9, Thirumala Nagar, Adoni, Kurnool (Dt).
2. B. Sateesh S/o. B. Ranga Swamy, Hindu, aged about 29 years, DAK Sevak Head Post Office, Adhoni, kurnool. (Dt).H.No:21/229/, Near Desai Hospital, Mandigiri, Adoni, Kurnool (Dt).
3. H.Raghavendra , S/o. H.Basappa, Hindu, aged about 31 years, Track Man at S.C. Railway Deparment Guntakal Division. H.No. 1/50 S.C.Colony, Huvvanur (V) virupapuram (P) Adoni (M) Kurnool (Dt).
4. D.Rama swamy S/o. D.Dastagiri, Hindu, aged about 52 years, H.No:373/9, Thirumala Nagar, Adoni, Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **05-09-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL
ARB. CLAIM PETITION No. 236/2021

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
P. PRAMEELA RANI & Others
...Opponents

1. P. Prameela Rani D/o P.Obulesu Hindu, aged about 43 years Technical Expart Municipal Office Adoni. H.No: # 1-1654, Gandhi Nagar, Yemmiganur, Kurnool (Dt).
2. T. Narasimhulu S/o.T. Marenna Hindu, aged about 45 years, Coductor APSRTC Adoni. H.No:#1-541-18/A5, 4th class Employees Colony, Adoni, Kurnool(Dt).
3. P. Sujatha W/o. T. Narasimhulu Hindu, aged about 45 years SCHOOL ASST, ZPHS school, Dhanapuram. H.No:#1-541-18/A5, 4th class Employees Colony, Adoni, Kurnool (Dt).
4. P. Daivadeenam S/o P.Kesanna Hindu, aged about 46 years, Coductor APSRTC Adoni. H.No:#2/27/1, Vemugodu, Thippanur, gonegandla (M) Kurnool (Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **05-09-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 286/2021

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
E. LALITHAMMA & Others
...Opponents

1. E.Lalithamma S/o E.Prathap goud Hindu, aged about 40 years she is a house wife H.No:40-800 Neharu Nagar, Kurnool.
2. M.Raja Bhaskar S/o M.Ramaiah Hindu, aged about 45 years, police constable police Deparment kurnool H.No:4-166 Peddarajupallem, Pasupula, Kurnool.
3. D.Janardhan Raju S/o D.Subbaraju Hindu, aged about 47 years police constable police Deparment bethacherla H.No:41-222 Kotha peta, Dhone, Kurnool (Dt).
4. R.E.Radha S/o E.Ramachandrudu Hindu, aged about 45 years, prop of seetha kids wear Dhone. H.No:4-14 Jaladurgam, peapully, kurnool (Dt).
5. E.Prathap Goud S/o E,Anjaneyulu Hindu Aged about 50 years H No 15-85 Patha Peta, Dhone, Kurnool (Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 5

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **05-09-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 287/2021

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
S. NOORJAHAN BEGUM & Others
...Opponents

1. S.Noorjahan Begum W/o S.Moinuddin Muslim, aged about 59 years She Is Pensioner. H.No:25-121-A1,Gotty Road Kondapeta Dhone Kurnool(Dt).
2. D.Ashrafulla Khan S/o D.Amamulla Khan Muslim, aged about 51 years, Junior Asst In R.P.O,Guntakal. H.No:4-149-32-11-1,Srirama Nagar Mallyala Dhone Kurnool(Dt).
3. S.Mana Basha S/o.S.Rahiman Muslim, aged about 35 years Asst In Loco Pilot Machanical At Tirupathi. H.No:93-A,Kondapeta,Near Railway Station Dhone Kurnool (Dt).
4. B.Sagar S/o Thimmaiah Hindu, aged about 32 years, Sujatha Mineral Traders Dhone. H.No:4-149-18,Teascher's Colony Near Sarada School Dhone Kurnool (Dt).
5. V.Premalatha D/o V,Venkatesh Hindu, aged about 32 years, Tech 3rd SSE Division, Gooty. H.No:2-34, Chandra Priya Nagar, Gooty Ananthapuram (Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 5

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **05-09-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 288/2021

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
V. MADHU SUDHAN & Others
...Opponents

1. V.Madhu Sudhan S/o. V.Hampaiah, Hindu, aged about 36 years, Sri Kanth Lorry Transport. H.No:Plot no:2-63, Hosuru(v), Pygeri, Near Beerappa Swamy Temple, Pathikonda(m), Kurnool(Dt).
2. K.Nagaraju, S/o. K.THimmappa, Hindu, aged about 39 years, Zilla Praja Parishad Attender, Kurnool. H.No:49-50A-31, Maddur Nagar, Kurnool(Dt).
3. R,Krishna Rao, S/o. R.venkata swamy, Hindu, aged about 44 years, Zilla Praja Parishad Attender, Kurnool, H.No.ward no:76-97-364A Weekar Section Colony, Kurnool(Dt).
4. M.Vigneswar Reddy, S/o. M.Jaya Rami Reddy, Hindu, aged about 25 years, Vigneswar Lorry Transport Dhone. H.No:7-2-18-9, Nehru Nagar, Dhone(m), Kurnool(Dt).
5. G.Ramalakshmamma, D/o. G.Ranganna, Hindu, aged about 48 years, Library Asst ZPHS At Pathikoda, H.No.18-124, Kavi Reddy Street Maddikera, Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 5

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **05-09-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 228/2021

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer
... Disputant
And
G. CHANDRAKANTHA & Others
...Opponents

1. G.Chandrakantha, W/o. G. Srinivasa Rao. Hindu aged about 53 years. . H.No: 81- 28A3,Ram Rahim Nagar,Near NH-7 Highway, Krishna Nagar, Kurnool (Dt).
2. G.Nageswari, W/o. V.Lakshmana rao , Hindu aged about 36 years. Deputy Executive Engineer,Public Health Quality Control Sub Division Ananthapur. H.No: 30-16- 152, Shamalamba Temple Streer Near Opsara Theater,Rajamundry, Telcom Nagar, Near Bishop Church, Kurnool (Dt).
3. S.Karimulla, S/o. S.Mahaboob Basha. Musleem aged about 26 years. Asst Executive Engineer DEE, Public Health Sub Division, Ananthapur H.No.87-917-2- Telcom Nagar, Near Bishop Church, Kurnool(Dt).
4. D.Harshavardhan S/o.D.Nagaraju, Hindu aged about 38 years. HDFC Bank Manager,Bowenpally,Secundrabad H.No: 8-3-67, Flat No-6,Jayaprakash Nagar Yellareddy Guda, Khairathabad Sri Nagar Colony Hyderabad,.(T.S)
5. G.Srinivasulu, S/o. G.Suryanarayana, Hindu aged about 58 years. Business H.No: 81- 28A3,Ram Rahim Nagar, SBH Bank Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No.1 TO 5

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **05-09-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

1 నుండి జిల్లా వ్యాప్త ఆందోళనలు

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

అధిక ధరలు, నిరుద్యోగ సమస్యపైన దేశవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయని, అందులో భాగంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుంచి 4వ తేదీ వరకు ఆందోళనలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. శనివారం నందికొట్కూరులోని సిపిఎం కార్యాలయంలో కార్యకర్తల సమావేశం బెస్తరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల వంట గ్యాస్ సిలిండర్ ధర 450 నుండి 1150 రూపాయలకు పెరిగిందని అన్నారు. విద్యుత్, ఆర్టీసీ చార్జీలు, పెట్రోలు, డీజిల్, ఆస్తిపన్ను, చెత్త పన్ను, నీటి పన్ను, నిత్యవసర సరుకుల, కూరగాయల ధరలు సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా పెరిగిపోయాయని చెప్పారు. ప్రభుత్వ రంగాల్లో లక్షలాది పోస్టులు ఖాళీ ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భర్తీ చేయడం లేదని మండిపడ్డారు. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోతున్నా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. అధిక ధరలు, నిరుద్యోగ సమస్యపైన జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 1వ తేదీ సచివాలయాల ముందు, 4వ తేదీ మండల కార్యాలయాల ముందు ప్రజలను సమీకరించి ఆందోళన చేపట్టాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావు, నాయకులు కె.భాస్కర్ రెడ్డి, సంపంగి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, నాగన్న, రామిరెడ్డి, జయరాణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఉప ఎన్నికలు

- వైసిపి బలపరిచిన అభ్యర్థులు కోటకందుకూరు సర్పంచిగా, 8 వార్డుల్లో మెంబర్లుగా విజయం
- టిడిపి బలపరిచిన అభ్యర్థులు 2 వార్డుల్లో గెలుపు

కోటకందుకూరులో బారులు తీరిన ఓటర్లు

సర్పంచిగా డిక్లరేషన్ ఫారమ్ అందుకుంటున్న విజేత లక్ష్మీదేవి

ప్రజాశక్తి - విలేకరులు

నంద్యాల జిల్లాలో శనివారం జరిగిన సర్పంచి, వార్డు మెంబర్ల ఉప ఎన్నికల్లో అధికార పార్టీ వైసిపి అధిక్యంలో నిలిచింది. కోటకందుూరు సర్పంచి స్థానంతో పాటు మొత్తం 8 వార్డు మెంబర్లుగా వైసిపి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. సంజామల, ప్యాపిలి మండలాల్లో 2 వార్డు మెంబర్ల స్థానాల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. కొత్తపల్లి మండలంలో అధికార, ప్రతిపక్షం మద్దతు ఇచ్చిన అభ్యర్థి విజయం సాధించారు.

కోటకందుకూరు సర్పంచి స్థానం వైసిపి వశం

ఆళ్లగడ్డ : మండలంలోని కోట కందుకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి శనివారం జరిగిన ఉప ఎన్నికల్లో వైసిపి బలపరిచిన అభ్యర్థి నల్లజన లక్ష్మీదేవి టిడిపి అభ్యర్థి ఆర్ల నాగ శ్రీనివాసులపై 402 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మొదటి రౌండ్ నుండి నాలుగు రౌండ్ల వరకు వైసిపి తన ఆధిక్యాన్ని చూపించింది. రెండవ స్థానంలో టిడిపి, మూడవ స్థానంలో ఎస్‌డిపిఐ బలపరిచిన అభ్యర్థులు నిలిచారు. ఉత్కంఠగా జరిగిన ఈ సర్పంచ్ ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి నల్లజన లక్ష్మీదేవి (గంప గుర్తు) 402 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడంతో ఆ పార్టీ నేతలు పట్టు నిలుపుకున్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నిక :

సర్పంచి ఉప ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఉదయమే పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు బారులు తీరారు. నవ వధువు జ్యోతి కళ్యాణ మండపం నుంచి పోలింగ్ కేంద్రానికి చేరుకొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం ఓటర్లు 3240 ఉండగా 2,620 ఓట్లు పోలయ్యాయి. వైసిపి అభ్యర్థి నల్లజన లక్ష్మీదేవికి 1243, టిడిపి అభ్యర్థి ఆళ్ల నాగ శ్రీనివాసులకు 841, ఎస్‌డిపిఐ అభ్యర్థి ముక్తార్ భాషకు 460 ఓట్లు వచ్చాయి. 402 ఓట్ల మెజార్టీతో లక్ష్మీదేవి గెలుపొందడంతో ఎన్నికల అధికారి ధ్రువపత్రాన్ని అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి వెంకటరామయ్య ఆధ్వర్యంలో సిఐలు రమేష్ బాబు, హనుమంత నాయక్, చంద్రబాబు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పగడ్బందీ బందోబస్తు చేపట్టడంతో ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది.

ఎస్.లింగందిన్నెలో వార్డు మెంబర్‌గా వైసిపి అభ్యర్థి విజయం

మండలంలోని ఎస్.లింగందిన్నె (మిగతా 6వ పేజీలో..)

చీకట్లో పల్లెలు...

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో అప్రకటిత విద్యుత్తు కోతలు పెరిగిపోయాయి. రాత్రి వేళ కరెంట్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు నిలిపివేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. డిమాండ్ మేరకు ఉత్పత్తి లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇష్టానుసారం సరఫరా ఆపేస్తున్నారు. అత్యవసర లోడ్ రిలీఫ్ పేరిట గంటల తరబడి కోతలు విధిస్తుండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. నిద్ర లేని రాత్రిళ్లు గడపాల్సి వస్తోందని గ్రామీణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సాధారణంగా 13 నుంచి 14 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగం జరుగుతోంది. 640 మెగావాట్ల డిమాండ్ ఉంటోంది. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడిచినా ఆశించినంత వర్షపాతం నమోదు కాలేదు. గత నెలలో మూడు రోజుల పాటు కురిసిన వర్షాలు మినహా ఉమ్మడి జిల్లాలో ఎక్కడా భారీ వర్షాలు కురవలేదు. ఇదే సమయంలో ఎండల తీవ్రత కూడా అధికంగానే ఉంది. దీంతో ప్రస్తుతం జిల్లాలో విద్యుత్తు వినియోగం వేసవిలో ఉన్నట్లే ఉంది. సాయంత్రం 6 గంటల నుంచి గృహ, వాణిజ్య వినియోగం ఎక్కువగా ఉంటోంది. కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలో సాయంత్రం 7.30 నుంచి అర్ధరాత్రి 12 గంటల మధ్య 750 మెగావాట్ల డిమాండ్ ఉన్నట్లు విద్యుత్తు శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ సమయంలోనే సరఫరా లోటు ఏర్పడి గ్రామాల్లో కోతలకు కారణం అవుతోంది. ఎడా పెడా విద్యుత్తు కోతలతో గ్రామీణులు అల్లాడుతున్నారు. సాయంత్రం వేళల్లో కోతలు విధిస్తుండటంతో పలు గ్రామాల్లో ప్రజలు సబ్ స్టేషన్లను ముట్టడిస్తున్నారు.

జలాశయాలకు తగ్గిన వరద..

జిల్లాలో జలాశయాలకు వరద నీటి ప్రవాహం తగ్గుతోంది. శ్రీశైలం జలాశయానికి చుక్క నీరు కూడా పై నుండి వచ్చి చేరడం లేదు. కర్ణాటకలోని తుంగభద్ర జలాశయానికి కూడా వరద నీటి ప్రవాహం స్వల్పంగా ఉంది. ఎగువన వర్షాలు కురవకపోవడంతో ఇన్ ఫ్లో చాలా తక్కువగా ఉంటోంది.

ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెరగాలి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లోనే గర్భిణులు ప్రసవం అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి మాతా శిశు మరణాల (మెటర్నిటీ చైల్డ్ డెత్)పై అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు మరణాలు గణనీయంగా తగ్గించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలోనే గర్భిణులు ప్రసవాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తమ పరిధిలోని గర్భవతులను అనుసంధానం చేసుకొని తరచూ వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నాలుగు మాతృ మరణాలు, మూడు శిశు మరణాలపై సంబంధిత వైద్యాధి కారులు, ఏఎన్ఎంలతో కలెక్టర్ సమీక్షిస్తూ భవి ష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రణాళిక బద్ధమైన చర్యలు తీసుకోవా లన్నారు. ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరిగే సమయంలో తలెత్తే లోపాలను గుర్తించి సరి చేసుకోవాలని సూచించారు. సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటల పాటు డాక్టర్లు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆస్పత్రులలో పరికరాల కొరత ఉన్నట్లయితే ఆరోగ్యశ్రీ లేదా ఆసుపత్రి అభివృద్ధి నిధుల నుండి ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి సామాజిక ఆరోగ్య కేంద్రాలకు, ఏరియా హాస్పిటల్‌లకు పేషెంట్లను తరలించే టప్పుడు సంబంధిత పేషెంట్ ఆరోగ్య పరిస్థితులపై రిఫరల్ హాస్పిటల్ సిబ్బందికి వివరించాలన్నారు. నంద్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్‌కు సంబంధించి ఓల్డ్ బ్లడ్, ప్యాకెడ్ సెల్స్, ఎస్ఎఫ్ పి రక్త బ్యాగులను ఇచ్చే విధంగా నివేదికలు సిద్ధం చేసి పంపాలని సూచించారు. ప్రతి ఆసుపత్రిలో సీటీజి మిషన్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. గర్భవతులను 108 వాహనంలో పంపేటప్పుడు సంబంధిత ఏఎన్ఎం, ఆశ వర్కర్ వెంట వెళ్లి రిఫరల్ ఆసుపత్రిలో అప్పజెప్పేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జఫ్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

తక్షణమే జీతాలు చెల్లించాలి

- ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి
- డిఇఒ కార్యాలయం ఎదుట ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జూన్ నెలలో బదిలీలు, ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ముందు ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ ఎం.సుబ్బన్న, డిప్యూటీ సెక్రటరీ జనరల్ కెవి.శివయ్య, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ పి.వరప్రసాద్, ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు మాట్లాడారు. ప్రస్తుతం అమలు చేస్తున్న పని సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేయాలని, ప్రాథమిక పాఠశాల విద్యను నాశనం చేస్తున్న ప్రభుత్వ ఉత్తర్వులు 117ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. గోపాలకృష్ణ, రాష్ట్ర సహ అధ్యక్షుడు చంద్ర శేఖర్, పిఈటి, పీడీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్, నాయకులు శ్రీనివాసులు, నరసింహా రావు, ఎపిటిఎఫ్-257 నాయకులు రాజ్ కుమార్, నౌమన్ భాష, జాని భాష, జమాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

గృహ నిర్మాణాలు వేగవతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

జగనన్న గృహాల నిర్మాణాలను వేగవంతం చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ అధికారులను ఆదేశించారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని పగిడ్యాల రోడ్డులో ఉన్న జగనన్న లేఅవుట్ల గృహాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పట్టణంలోని కురువపేట సచివాలయం-2ను అకస్మిక తనిఖీ చేశారు. సచివాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం నందికొట్కూరు మండలంలోని బిజినవేముల గ్రామ సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జీఈఆర్ సర్వే, ఇంటింటి ఓటర్ సర్వే పని తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

భూ సేకరణ క్లైయిమ్‌లు క్లియర్ చేయండి : జెసి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రభుత్వం నిర్దేశించిన రెవిన్యూ అంశాలను కాల పరిమితిలోపు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో, అంకితభావంతో పని చేయాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్ని మండలాల తహశీల్దార్‌లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో భూసేకరణ, పిఓఎల్ఆర్ రీ సర్వే, చుక్కల భూములు, ఓటర్ల జాబితా సవరణ, కోర్టు కేసుల సత్వర పరిష్కారం తదితర రెవిన్యూ అంశాలపై తహశీల్దార్‌లతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 340సి, 167కె జాతీయ రహదారుల భూములకు సంబంధించి భూ సేకరణ పూర్తయి పెండింగ్లో ఉన్న క్లైమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత నివేదికలను ఈనెల 24వ తేదీ లోపు సమర్పించాలని ఆదేశించారు. భూ వివాదాలను పరిష్కరించడమే సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమన్నారు. రీ సర్వే ప్రక్రియలో నాణ్యత ప్రమాణాలు పాటించి పక్కాగా పకడ్బందీగా చేపట్టాలన్నారు. వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో సర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు. అన్ని మండలాల్లో పెండింగ్‌లో వున్న ఫారం-6, 7, 8లకు సంబంధించి దాదాపు 5170 దరఖాస్తులను వేగవంతంగా, పారదర్శకంగా విచారించి ఈ నెల 21వ తేదీలోగా ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాలు, ఇళ్ల పట్టాలకు అవసరమైన భూములు, సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారులకు సంబంధించిన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అన్ని మండలాల్లో పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కామేశ్వరరావు, వెంకటశివ, సంబంధిత డివిజన్, ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

బియ్యం వ్యాపారి శ్రీనివాసులుపై పిడి యాక్ట్ నమోదు

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణానికి చెందిన బియ్యం వ్యాపారి ముత్తుకూరు శ్రీనివాసులు అలియాస్ డాన్ శ్రీనుపై పిడి యాక్ట్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామిరెడ్డి శనివారం తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ శ్రీనివాసులు బనగానపల్లె, అవుకు, నందివర్గం, నంద్యాల, ఆళ్ళగడ్డ, సంజామల, గోస్పాడు పోలీస్ స్టేషన్‌లలో పిడిఎస్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తూ పలు కేసుల్లో ముద్దాయిగా ఉండడంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు, పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి కడప సెంట్రల్ జైల్‌కు పంపినట్లు చెప్పారు. బనగానపల్లె మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాలికలు విద్యలో రాణించాలి

- మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

విద్యార్థినిలు బాగా చదువుకుని భవిష్యత్తుకు బంగారు బాట ఏర్పరుచుకోవాలని జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సిరివెళ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సదస్సుకు జిల్లా ఎస్‌పి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థినుల సౌకర్యార్థం రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ కాత్యాయని, సెవెన్ హిల్స్ హాస్పిటల్ గ్రూపు అధినేత మారుతి కుమార్ విరాళంగా అందించిన ఇన్వర్టర్‌ను ప్రారంభించారు. అనంతరం స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అపత్కాల పరిస్థితులలో ఉపయోగపడే దిశ యాప్, ముఖ్యంగా బాలికల సంరక్షణ భవిష్యత్తు బంగారు బాటగా ఉండాలంటే ఇప్పటినుంచే ఎలాంటి జాగ్రత్తలు, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలనే విషయాన్ని విద్యార్థునులకు వివరించారు. అలాగే బాలికలకు మంచి విద్య నేర్పడానికి సహకరిస్తూ, ఇంకా ఎలాంటి సేవా కార్యక్రమం చేయడానికైనా పోలీసు శాఖ ఎప్పటికీ ముందుంటుం దన్నారు. విద్యార్థులు మంచి ప్రతిభ పొందడానికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని, అవసరమైతే రెడ్‌క్రాస్ లాంటి సంస్థల సహకారంతో పోలీసు శాఖ సమన్వయంతో కస్తూర్బా స్కూల్స్‌కు విద్యా పరంగానే కాకుండా అన్ని రకాల సహాయ సహకారాలు భవిష్యత్తులో అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మారుతి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు తెలకపల్లి చైతన్య, సిరివెళ్ల మండల నాయకులు ఎర్రగుంట్ల మద్దిలేటి, డిఎఫ్ఓ రాజు నాయక్, కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి, సిరివెళ్ల ఎస్ఐ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

24న చలో విజయవాడ : సిఐటియు

1111ప్రజాశక్తి - నంద్యాల

జిల్లాలోని ఆయా మునిసిపాలిటీలలో పర్మినెంట్, ఇంజనీరింగ్, పారిశుధ్య, క్లాప్ డ్రైవర్స్, వివిధ విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్టు/అవుట్ సోర్సింగ్ కార్మికులందరి సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న చలో విజయవాడ కార్యక్రమానికి సిద్ధం కావాలని సిఐటియు పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కార్మికులతో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలన్నారు. జిఓ 151 ప్రకారం మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలోని అర్హత కలిగిన కాంట్రాక్టు కార్మికులందరికీ స్కిల్డ్, సెమి స్కిల్డ్ వేతనాలు చెల్లించాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ ఏపిసిఓ, ఎస్ నుండి మినహాయింపు యివ్వాలన్నారు. జిఓ 7 ప్రకారం కనీస విద్యా అర్హత, సీనియారిటీ ప్రాతిపదికన అర్హత కలిగిన ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలోని కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులందరికి రూ.6 వేలు హెల్త్ అలవెన్సులు, రిస్క్ అలవెన్సులు ఇవ్వాలన్నారు. పనిముట్లు, రక్షణ పరికరాలు, ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు కట్టించి ఇవ్వాలని కోరారు. వీటి సాధన కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు. భాస్కరాచారి, కృష్ణయ్య రామకృష్ణ, ఆదాము, కరిముల్లా, నాగేశ్వరరావు, ఈశ్వరయ్య, రామాంజ నేయులు, నాగేంద్రప్రసాద్, ప్రసాద్ రావు, మురళి, కర్ణ కుమార్, గురువేశ్వరుడు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రానికి ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రానికి ఉత్తమ అవార్డు లభించింది. శనివారం తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం, కోయంబత్తూరులో జరిగిన జోన్- 10 (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పాండిచ్చేరి) కృషి విజ్ఞాన కేంద్రాల వార్షిక జోనల్ సమావేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డా. గీతాలక్ష్మి, హైదరాబాద్ ఐసిఏఆర్-ఆటారి డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్.మీరా, ఐసిఏఆర్-అటారీ డైరెక్టర్ డా.వెంకట సుబ్రమనియన్ చేతుల మీదుగా కృషి విజ్ఞాన కేంద్రం యూనిట్ హెడ్ ధనలక్ష్మి ఉత్తమ అవార్డును అందుకున్నారు. యూనిటీ హెడ్ ధనలక్ష్మి మాట్లాడుతూ భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి - వ్యవసాయ సాంకేతికత పరిశోధన, వినియోగ సంస్థ (ICAR-ATARI) తరఫున 2022-2023 గాను 30 విభాగాల్లో 19 ప్రశంశా పత్రాలతో జోనల్‌లో 72 కృషి విజ్ఞాన కేంద్రాలలో ఉత్తమ కృషి విజ్ఞాన కేంద్రం అవార్డు వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో నాలుగు రాష్ట్రాల వ్యవసాయ విశ్వవిద్యాలయాల విస్తరణ సంచాలకులు, ఆటారి శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

అవార్డును అందుకుంటున్న యూనిట్ హెడ్ ధనలక్ష్మి

కొత్తూరు ఆలయంలో అమరావతి సచివాలయ అధికారిణి

ప్రజాశక్తి - పాణ్యం : మండలంలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం కొత్తూరు సుబ్బారాయుడు స్వామిని అమరావతి సచివాలయంలోని రెవెన్యూ విభాగం ప్రత్యేక ఉప కలెక్టర్ లక్ష్మీ కుమారి, కార్యాలయ సిబ్బంది శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈఓ. రామకృష్ణ, సిబ్బంది సుబ్బారెడ్డి, అర్చకులు కిట్టయ్య స్వామి, గ్రామ రెవెన్యూ కార్యదర్శి వీరేశ్‌లు స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని చిన్నకంబలూరు గ్రామ సమీపంలోని పంట పొలాల్లో విద్యుత్తుషాక్‌కు గురై తలారి శేఖర్ (22) మృతి చెందాడు. వివరాలు.. గ్రామానికి చెందిన తలారి సూరన్న కుమారుడు శేఖర్ పొలంలో వరి నారుమడికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. పొలంలో ఉన్న విద్యుత్ స్టాటరును ఆన్ చేస్తుండగా విద్యుత్ తీగలు స్టార్టర్‌కు రాసుకొని షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ యువకుడు డిగ్రీ చదువుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

తెలుగు గంగ కాలువ ద్వారా సాగునీరు విడుదల

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు అందించేందుకు తెలుగు గంగ కాలువ ద్వారా అధికారులు నీటిని విడుదల చేశారు. శనివారం మండలంలోని 16 నుంచి 23వ బ్లాక్ ఛానల్ల వరకు నీరు చేరింది. అయితే తెలుగంగ ఉన్నత అధికారులు మాత్రమే వెలుగోడు రిజర్వాయర్ నుంచి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని, ఈ నీరు ప్రస్తుతం సాగు చేసిన ఆరుతడి పంటలకు మాత్రమే ఉపయోగించుకోవాలని సూచిస్తున్నారు. కాలువల వెంట ప్రవహించే నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలని, వృధా చేయవద్దని తెలుగు గంగ అధికారులు కోరుతున్నారు.

గ్రూప్ 1 విజేతకు సన్మానం

ప్రజాశక్తి - పగిడ్యాల

ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాలలో విజయం సాధించిన పగిడ్యాల గ్రామానికి చెందిన బాల గోవిందును పాఠశాల సిబ్బంది శనివా రం సన్మానించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రమణారావు, జూని యర్ అసిస్టెంట్ తోకల పీతాంబ రెడ్డి మాట్లా డారు. పగిడ్యాల గ్రామానికి చెందిన బాల గోవిం దు గ్రూప్ 1లో విజయం సాధించి అసిస్టెంట్ ఆడిట్ అధికారుగా ఎంపికైనందుకు అభినందనీ యమన్నారు. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించారని అన్నారు. నందికొ ట్కూరులో ఇంటర్మీడియట్ చదివి అక్కడి నుంచి అంచలంచలుగా ఎదిగి గ్రూప్ 1లో విజయం సాధించి అసిస్టెంట్ ఆడిట్ అధికారిక ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం బాల గోవిందును పూలమాలవేసి దుశాల్వతో సన్మానించారు.

పవర్ లిఫ్టింగ్‌లో లీడర్స్ మోడల్ స్కూల్ విద్యార్థికి బంగారు పతకం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని లీడర్స్ మోడల్ స్కూల్ విద్యార్థి ఏ. మధుతేజ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పథకం సాధించినట్టు పాఠశాల కరస్పాండెంట్ జె.రవి రాకేష్ జీ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ వైజాగ్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ పోటీలలో తమ విద్యార్థి మధు తేజ పవర్ లిఫ్టింగ్ సబ్ జూనియర్స్ 75 కేజీల పోటీలలో బంగారు పతకము, బెంజ్ ప్రెస్ పోటీలలో కాంస్య పథకము సాధించాడని , మధుతేజ గతంలోనూ జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ పోటీల లో మొదటి స్థానంలో నిలిచారని తెలిపారు. మధు తేజ ను పాఠశాల ప్రిన్సిపల్ దీపాళి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూర్

ప్రతి ఇంటికి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలన్న ధ్యేయం ఈ ప్రభుత్వాన్నిదని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. శనివారం నాడు మండలంలోని వెంకటాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటిలో ప్రభుత్వం ద్వారా లబ్ధ పొందుతున్న పథకాలను వివరించారు. అనంతరం గ్రామంలో అనారో గ్యాలతో బాధపడుతున్న కుటుంబ సభ్యులకు పలువురికి వ్యక్తిగతంగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లకాల తిరుపాల్ మ్మ, జడ్పిటిసి శివ శంకర్ రెడ్డి, తాసిల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మోహన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపలో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కి ఫిర్యాదు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నిబంధలను పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని శనివారం నందికొట్కూరు పట్టణానికి వచ్చిన జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సామూన్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్కా కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు. డక్కా కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో తెరు చుకొని 3 నెలలు అవుతున్న నందికొట్కూరు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు పూర్తి వ్యతిరేకంగా నడుపుతున్నారని అన్నారు. కొన్ని విద్యా సంస్థలు రేకుల షెడ్లలో పాఠశాల సంవత్స రాలుగా విద్యా సంస్థలు నడుపుతున్నా మండల విద్యాశాఖధికారినీ పట్టించుకో వడంలేదని ఆరోపిం చారు. వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనియెడల ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు హర్షనవీన్ రాజు పాల్గొన్నారు.

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కి ఫిర్యాదు

పంట నమోదు చేసుకోండి

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల మండలం పులిమద్ది, రాయమా ల్పురం, పోలూరు గ్రామాల్లో ఈ-క్రాప్ పంట నమో దును మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు ఎఇఒలతో కలిసి క్షేత్ర స్థాయిలో శనివారం పరిశీలించారు. రైతులు ఈ-పంట నమోదు పంటల నమోదు చేసేటపుడు వాస్తవ నీటి ఆధారమును, వాస్తవ కౌలుదారులను మాత్రమే నమోదు చేయా లని సిబ్బందిని హెచ్చరించారు. పంట నమోదుతో ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. **కొలిమిగుండ్ల :** రైతులు తమ పొలాల్లో వేసిన పంటలకు పంట నమోదును తప్పని సరిగ్గా చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి పేర్కొన్నారు. మండలంలోని బెలూం, సింగవరం గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల అధికారులు పంట నమోదు కార్యక్రమం చేస్తున్నారని, ప్రతి రైతు తప్పనిసరిగ్గా తమ పొలం వద్దకు వెళ్లి పంట సమోదు చేయించుకోవాలన్నారు. సెప్టెంబర్ 15లోపల పంట నమోదు చేయించుకో వాలన్నారు. ఏఈఓ నాగరాజు, వీఏఏ చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** సెప్టెంబర్ 15వ తేదీవ లోపల సాగుచేసిన పంటలను ఆర్బికే సిబ్బందితో కలిసి ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి స్వాతి సూచించారు. శనివారం పార్నపల్లి గ్రామంలో క్షేత్ర స్థాయిలో పంటలను సందర్శించి ఈ క్రాప్ బుకింగ్ చేశారు.

కొలిమిగుండ్ల : పంటలను నమోదు చేస్తున్న ఏవో బి జ్యోతి

సర్పంచ్ ఇరిగెలవిశ్వనాథ్ రెడ్డి, బండి శేఖర్

రుద్రవరం : గెలుపొందని ఆర్వుగండ్ల లక్ష్మీదేవి, సంబరాలు చేసుకుంటున్న నాయకులు

పగిడ్యాల : డిక్లరేషన్ ఫామ్ అందుకుంటున్న సాంబ

ప్రశాంతంగా ఉప ఎన్నికలు

(5వ పేజీ తరువాయి..) గ్రామంలో 9వ వార్డ్ మెంబర్‌గా వైసిపి అభ్యర్థి బండి శేఖర్ గెలుపొందారు. వైసిపి, టిడిపి, బిజెపి బలపరిచిన అభ్యర్థులు బండి శేఖర్, బండి వసంత కుమార్, బండి వినోద్‌లు బరిలో నిలిచారు. వైసిపి సర్పంచ్ ఇరిగెల విశ్వనాథరెడ్డి, ఇరిగెల సోదరులు గ్రామంలో తమ పట్టు నిలుపుకునేందుకు ఈ ఉపఎన్నికపై దష్టి సారించారు. టిడిపి, వైసిపి మధ్య పోటీ ఉండాల్సి ఉండగా ఎస్.లింగందిన్నెలో మాత్రం వైసిపి, బిజెపి మధ్య పోటీ జరిగింది. దీంతో టిడిపి తృతీయ స్థానానికి వెళ్లింది. వార్డులో మొత్తం 140 ఓట్లకు గాను 124 పోలయ్యాయి. అందులో వైకాపా అభ్యర్థి బండి శేఖర్‌కు 63, బిజెపి అభ్యర్థి బండి వినోద్ కుమార్‌కు 52, టిడిపి అభ్యర్థికి 5 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి బండి శేఖర్ 11 ఓట్ల మెజారిటీతో బిజెపి అభ్యర్థిపై విజయం సాధించారు.

కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామంలో 4వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి కొండా మహేశ్వరీ టిడిపి అభ్యర్థి రాములమ్మపై 19 ఓట్ల తేడాతో గెలుపొందారు. మొత్తం 243 ఓట్లకు గాను 199 పోలయ్యాయి. అందులో మహేశ్వరీకి 105, రాములమ్మకు 86 ఓట్లు వచ్చాయి. చెల్లనవి 6, నోటాకు 2 ఓట్లు పడ్డాయి. గెలుపొందిన అభ్యర్థికి ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రం అందజేశారు. గ్రామంలో ఎలాంటి సంఘటన జరగకుండా ఎస్ఐ రమేష్ రెడ్డి పర్యవేక్షించారు.

రుద్రవరం : మండలంలోని పేరూరు గ్రామంలో 5వ వార్డు మెంబర్‌గా వైసిపి అభ్యర్థి ఆర్వుగండ్ల లక్ష్మీదేవి 23 ఓట్లతో గెలుపొందారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కోటయ్య మాట్లాడుతూ 5వ వార్డుకు 171 ఓట్లు ఉండగా 143 ఓట్లు పోల్ అయ్యాయన్నారు. వైసిపి అభ్యర్థి లక్ష్మీదేవికి 82, టిడిపి అభ్యర్థి కోతి సుబ్బమ్మ 59 ఓట్లు వచ్చాయి. 2 ఓట్లు చెల్లనివిగా నిర్ణయించారన్నారు. లక్ష్మీదేవికి గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఆర్వుగం డ్ల లక్ష్మీదేవి విజయానికి కృషి చేసిన వైసిపి నాయ కులు శాగం తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి బాలనాగిరెడ్డి, సర్పంచ్ కొనేటి దానంలను పూలమాలలతో అభినందించారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పగిడ్యాల : పగిడ్యాల గ్రామపంచాయతీ పరిధిలో 9వ వార్డు ఉప ఎన్నికల్లో వైసిపి బలపరిచిన గుండెపోగు సాంబ 64 ఓట్ల మెజార్టీతో ప్రత్యర్థి మినుగు బాబుపై విజయం సాధించారు. 545 ఓట్లు ఉండగా 390 పోలయ్యాయి. 71.5 పోలింగ్ శాతం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుభాన్ తెలిపారు. గుండెపోగు సాంబకు 220 ఓట్లు, మినుగు బాబుకు 164 ఓట్లు పోల్ అయ్యాయి. గెలుపొందిన గుండెపోగు సాంబకు డిక్లరేషన్ ఫామ్ అందజేశారు. ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున చర్యలు తీసుకున్నారు. డిక్లరేషన్ ఫామ్ గుండెపోగు సాంబ తీసుకునేటప్పుడు మాజీ జెడ్పిటిసి పుల్లాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న , పల్లె సత్యనారాయణ రెడ్డి ఉన్నారు. గుండె పోగు సాంబ గెలుపొందడంతో మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డిని ఎత్తుకొని ఈలలు కేకలతో సంబరాలు చేసుకుంటూ బస్టాండ్ లో ఉన్న వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

చాగలమర్రి : మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో జరిగిన 5వార్డు ఉప ఎన్నికల్లో ఓబులేసు 59 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. స్థానిక వార్డులో మొత్తం 77ఓట్లు ఉండగా 62ఓట్లు పోల్ కాగా, ఓబులేసుకు 60 ఓట్లు రాగా సమీప అభ్యర్థి స్వర్ణలతకు ఒక ఓటు మాత్రమే వచ్చింది. మరో ఓటు నోటాకు పడింది. దీంతో ఓబులేసు 59 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం జరిగిందని రిటర్నింగ్ అధికారి రామచంద్రయ్య తెలిపారు. విజయం సాధించిన అభ్యర్థికి ఎన్నికల అధికారులు డిక్లరేషన్ ధ్రువ పత్రాలను అందజేశారు.

బేతంచెర్ల : మండలంలోని రహిమాన్ పురం, ఎం పెండేకల్లు గ్రామాలలో జరిగిన వార్డు సభ్యుల రెండు వార్డుల ఉపఎన్నికలలో భాగంగా రెండు స్థానాలను వైసిపి బలపరిచిన అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. ఎం.పెండకల్లు గ్రామంలో మిట్ట వేణుగోపాల్ రెడ్డికి 104 ఓట్లు రాగా, సమీప అభ్యర్థి శివ శంకర్ రెడ్డి పై 44 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రహిమాన్ పురం గ్రామంలో జరిగిన వార్డు ఎన్నికలలో బి ప్రసాద్ సమీప అభ్యర్థి మద్దిలేటిపై 58 ఓట్ల మెజార్టీతో విజేతగా నిలిచారు. అంతకుముందు ఉదయం ఏడు గంటలకే పోలింగ్ ప్రారంభం కాగా మధ్యాహ్నం ఒంటి గంట కు రెండు పోలింగ్ బూత్‌లలో 82 శాతం కావడం జరిగిందని సంబంధిత అధికారులు తెలిపారు. గెలుపొందిన అభ్యర్థులకు అర్హత పత్రాన్ని పోలింగ్ బూత్ అధికారులు అందజేశారు. ఎట్టకేలకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసి ందని అధికారులు తెలిపారు.

చాగలమర్రి : ఓటు వినియోగించుకునేందుకు వస్తున్న 90 ఏళ్ల వృద్ధురాలు

నందికొట్కూరు: మండలంలోని నాగటూరు గ్రామంలో 8వ వార్డు ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆర్థర్ వర్గానికి చెందిన సగినేలా ఉషనయ్య విజయం సాధించారు. వార్డులో మొత్తం 211 ఓట్లు ఉండగా 191 ఓట్లు పోలింగ్ అయ్యాయి. సగినేలా ఉషన య్యకు 122 ఓట్లు రాగా.. సమీప అభ్యర్థి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వర్గం అయినా చెరుకు రత్నమ్మకు 69 ఓట్లు వచ్చిన్నట్లు ఎన్నికల అధికారి షేక్షావల్లి తెలిపా రు. విజయం సాధించిన అభ్యర్థికి ఎన్నికల అధికా రులు డిక్లరేషన్ ధ్రువపత్రాలను అందజేశారు. ఎస్ఐ రమణ బందోబస్తు ఏర్పాటు చేశారు. డిఎస్పి శ్రీనివాసరావు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.

ప్యాపిలి : ప్యాపిలి మండలంలోని అలెబాద్ తాండ, ప్యాపిలి పట్టణంలోని రెండవ వార్డు మెంబర్ ఉప ఎన్నికల్లో అలెబాద్ తండాలో 30 ఓట్ల ఆధిక్యంతో వైసిపి బలపరిచిన అభ్యర్థి ఆర్. లక్ష్మిభాయ్‌పై తెలుగుదేశం పార్టీ బలపరిచిన నడిగడ్డ హారతి 19 ఓట్లతో వార్డు మెంబర్‌గా విజయం సాధించారు. గత 35 సంవత్సరాల నుండి పట్టణంలోని రెండవ వార్డులో టీడీపీ గెలవలేదు. ఇప్పుడు జరిగిన వార్డు మెంబర్ ఎన్నిక ఫలితాలతో ఆ రికార్డుని బద్దలు కొట్టడంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపయింది. ఓటర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డులోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వార్డు మెంబర్ హారతి అన్నారు.

సంజామల : మండలంలోని ఆకుమల గ్రామం లో 10వ వార్డు మెంబర్‌గా టిడిపి అభ్యర్థి శ్రీరాము లు లత 5 ఓట్ల మెజార్టీతో గెలుపొంది నట్లు ఆర్ఓ సుధాకర్ తెలిపారు. అభ్యర్థికి డిక్లరేషన్ ఫారం అందజేశారు. టిడిపి అభ్యర్థికి 94, వైసిపి అభ్యర్థికి 89, ఇతరులకు 6 ఓట్లు వచ్చినట్లు తెలిపారు.

కొత్తపల్లి: మండల కేంద్రమైన కొత్తపలి లోని 10వ వార్డు మెంబర్‌గా తప్పెట నాగమ్మ గెలుపొందారు. ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి గోదా శివమ్మ, ఉమ్మడి అభ్యర్థి తప్పెట నాగమ్మ స్వతంత్ర అభ్యర్థి గోదా శివమ్మపై 7 ఓట్ల మెజార్టీతో గెలుపొం దినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పెద్దన్న, పోలింగ్ స్టేషన్ అధికారి త్రిలింగేశ్వర రెడ్డి తెలిపారు.

ఆర్‌టిసి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-డోన్

ఆర్‌టిసి కార్మికులకు ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఎంప్లాయిస్ యూనియన్ డోన్ డిపో సెక్రటరీ ఐవిఆర్.రెడ్డి, రాష్ట్ర ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి.దామోదర్ రావు పేర్కొన్నారు. శనివారం విజయవాడ నుంచి హిందూపూర్‌లో జరిగే జిల్లా కౌన్సిల్ సమావేశానికి పూరి ఎక్స్‌ప్రెస్ నందు ప్రయాణిస్తున్న రాష్ట్ర ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పలిశెట్టి దామోదర్ రావును మధ్యాహ్నం 12 గంటలకు సమయంలో రైల్వే స్టేషన్ నందు డోన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ డోన్ డిపో సెక్రటరీ ఐవిఆర్.రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న అలవెన్స్‌లు ఇప్పించాల ని ఎన్ క్యాష్‌మెంట్ అమౌంట్‌ను జమ చేయించాలని కోరారు. ఇందుకు రాష్ట్ర ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి.దామోదర్ రావు సానకూ లంగా స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఆర్టీసీ కార్మికుల సమస్యలను తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ గ్యారేజీ సెక్రెటరీ దాస్,కోశాధికారి చాంద్ బాష,నాయకులు టీవీఆర్ రెడ్డి,నల్లప్ప,నాగేంద్ర,నవీన్,ఎస్ఎస్ రాముడు,ఏ డి సి రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పి.దామోదర్ రావును కలిసి తమ సమస్యలను విన్నవించుకుంటున్న ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా రాహత్ బాధ్యతలు

ప్రజాశక్తి - నందికొట్కూరు

మార్కెట్ యార్డు నూతన చైర్మన్‌గా రాహత్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్లుగా షేక్ ఉస్మాన్ బాషా,జలీల్ అహ్మద్, ఆదిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ జబ్బార్ మాట్లాడుతూ నమ్ముకున్న కార్యకర్తలకు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి న్యాయం చేస్తారని అన్నారు. అనంతరం సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధనరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జబ్బార్,మాజీ మార్కెట్ యార్ చైర్మన్ తువ్వ శివరామకృష్ణా రెడ్డి,మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి,నందికొట్కూరు ఎంపీపీ మురళీక్రిష్ణారెడ్డి, నంద్యాల కర్నూలు జిల్లా ల వైస్సార్సీపీ ముస్లిం మైనారిటీ నాయకులు అభూబక్కర్,నంద్యాల జిల్లా వైస్సార్సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, నందికొట్కూరు మండల కన్వీనర్ మన్సూర్, ఓంకార్‌రెడ్డి,ఉస్మాన్ బేగ్,ఉపేంద్రరెడ్డి, మహేశ్వరరెడ్డి, నాగశేనారెడ్డి, కౌన్సిలర్‌లు రావూఫ్, నాయక్ లడ్డు,సమీఉల్లా,సుంకేసుల రాముడు, ఆసమ్, ఇస్మాయిల్, మునీర్, అచ్చన్న, బద్దుల శ్రీకాంత్,రహీమ్, మాబాషా లు పాల్గొన్నారు.

టిడిపి నేత మృతి

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల మండల టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ సింగిల్‌విండో చైర్మన్ పుల్యాల సత్యం రెడ్డి అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత, టిడిపి నంద్యాల జిల్లా మాజీ అధ్యక్షులు గౌరు వెంకట్ రెడ్డి పగిడ్యాల గ్రామానికి చేరుకొని పుల్యాల సత్యం రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. టిడిపి నాయకులు జనార్దన్ రెడ్డి, రమణారెడ్డి, గిరీష్ రెడ్డి, మోహన్ రెడ్డి, పలుచాని జనార్దన్ రెడ్డి, వగిలి శ్రీను, మద్దిలేటి గౌడ్, కుమ్మరి గోవిందు, నాగరత్నం గౌడ్, పగడం శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న గౌరు దంపతులు

అనుమతి లేని మందులు అమ్మితే చర్యలు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని ఎరువుల డీలర్లు అనుమతి లేని క్రిమిసంహారక మందులు రసాయనిక ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి స్వాతి హెచ్చరించారు. శనివారం మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో నీ శ్రీనివాస ఫర్టిలైజర్స్ అండ్ క్రిమిసంహారక మందుల దుకాణాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మండలంలోని ఎరువుల దుకాణం దారులు అనుమతినేని మందులను కంసంహారక మందులను రసాయనక ఎరువులను విక్రయిస్తే ఎరువుల దుకాణాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్‌బికె నందు రైతులతో సమావేశమైయ్యారు. సెప్టెంబర్ 15వ తేదీ లోపల ఈక్రాప్ నమో దు చేసుకోవాలని, ఈ క్రాప్ చేసుకుంటేనే పంటల బీమా ధాన్యం కొనుగోలు లాంటి పథకాల్లో వస్తాయని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మహానందీశ్వరుని హుండీ ఆదాయం రూ.33.21లక్షలు

ప్రజాశక్తి - మహానంది

మహానంది క్షేత్రంలో శనివారం హుండీ లెక్కింపు నిర్వహించగా దేవస్థానానికి రూ.33,21,500 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రధాన ఆలయాల్లో భక్తులు 35 రోజులపాటు సమర్పించిన ఉభయ దేవాలయాల హుండీ కానుకలను ఆలయ ప్రాంగణంలోని అభిషేక మండపంలో సిబ్బందితో లెక్కించామన్నారు. ఇందులో స్వామి, అమ్మవారి ఆలయాలలోని హుండీలతోపాటు మిగిలిన ఉభయ ఆలయాల హుండీల కానుకలు లెక్కింపు నిర్వహించగా రూ.33,21,500 లక్షలు వచ్చిందని అన్నారు. అన్ని ఆలయాల ద్వారా 32,33,140వేలు,అన్నదానం హుండీ ద్వారా రూ.68,144 వేలు,గోసంరక్షణ రూ.20,216వేలు, యూఎస్ఏ 1 డాలర్-2,యూఎస్ఏ 20 డాలర్-1, యూఎస్ఏ 10 డాలర్1- బంగారం 047-300, వెండి 680-100 వచ్చినట్లు ఈవో పేర్కొ న్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ తరుపున వెలుగోడు గ్రూప్ టెంపుల్స్ ఈవో జనార్దన్ శెట్టి, తెలంగాణ ఆంధ్ర ప్రాంతాలలోని బాలాజీ, కృష్ణ, దత్త సాయి సేవకులు, ఆలయ అధికారులు, సిబ్బంది, పండితులు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

బోల్తా పడిన ఆటో

శ్రీశైలం ఘాట్‌లో ఆటో బోల్తా

- ఐదుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం ఘాట్లో శనివారం నాడు ఆటో బోల్తా పడి ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే సున్నిపెంట నుండి దోర్నాలకు ఆటో ప్యాసింజర్‌తో వస్తుండగా శిఖరం దాటి మూడు కిలోమీటర్ల సమీపంలో ఉన్న మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఆటోలో ఉన్న ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రయాణికులలో ఒకరు 108కు ఫోన్ చేయగా.. అంబులెన్స్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను సున్నిపెంట ప్రభుత్వ తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని చేస్తున్నారు.

సబ్ డివిజనల్ ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల ఎంపిక

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సబ్ డివిజనల్ ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ ఆర్డిఓ మిరియాల.దాసు అధ్యక్షతన శనివారం నాడు జరిగిన సబ్ డివిజనల్ ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల ఎంపిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో దాసు మాట్లాడుతూ ఈ సబ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో జిల్లాస్థాయిలో అధ్యక్షులుగా జిల్లా కలెక్టర్, రెవిన్యూ డివిజన్ స్థాయిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,రెవెన్యూ స్థాయిలోని అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు మెంబర్స్‌గా ఉంటారన్నారు. సబ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో ప్రధాన సభ్యులుగా ఎనుముల. రాజ కుమార్, ఎస్.షర్ఫుద్దీన్ అలి(ఎన్జీవో), డి.మీరా సాహెబ్, ఎస్.సాదిక్, అర్టి.నవీన్‌లను శ్రీశైలం, నందికొట్కూరు నియోజ వర్గాలకు సంబంధించిన వారిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ మొత్తం కూడా ఈ రెండు నియోజకవర్గాలలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. అనంతరం ఎంపికైన ప్రధాన సభ్యులు ఆర్డీవో దాసుకి శాలువా కప్పి, పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్. సిరాజుద్దీన్, వివిధ ప్రజాసంఘాల నాయకులు కల్ల.నాగన్న, కె.రత్నస్వామి టీ. నాగరాజు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వర్షం కురవాలని పూజలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

వర్షాలు కురవాలని మండలంలోని తవిసికొండ గ్రామ ప్రజలు, రైతులు మండలంలోని గూటిపల్లి గ్రామ పరిధిలో వెలసిన పాలుట్ల రంగస్వామి స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవునికి కావడి కట్టుకొని వాసు దేవుని (గాడిద)తో రంగనాథుడికి సద్ది మోగించు కుంటూ కాలినడకన భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం మొదలై రెండు నెలలైనా పొలాల్లో విత్తిన విత్తనాలు మొలకలు వచ్చి వర్షము పడనందున పంట మొత్తం ఎండిపో వడం జరుగుతుందన్నారు. పూర్వీకుల ఆచారం మేరకు వాసు దేవుని (గాడిద)తో పాలుట్ల రంగస్వామి వారికి సద్దినీ తీసుకొని, కావడి కట్టుకొని వెళ్లడం జరిగిందన్నారు.

రంగస్వామి వారికి సద్దినీ తీసుకొని వస్తున్న దృశ్యం

టిడిపితోనే భవిష్యత్తుకు భరోసా : బిసి

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

టిడిపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే భవిష్యత్తుకు భరోసా ఉంటుందని మాజీ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని కలుగొట్ల గ్రామంలో రెండవ రోజు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో మీ భవిష్యత్తు భరోసా కొరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి గ్రామానికి చేరుకోగానే గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బిసి గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీల్లోని సంక్షేమ పథకాలను వివరించి రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి సమానంగా జరగాలంటే తెలుగుదేశం పార్టీ రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకుడు అర్జున్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రమణ, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయం : చైర్మన్

ప్రజాశక్తి-డోన్

వార్డులలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. డోన్ పట్టణంలోని 22వ వార్డులో సీఎండీఎఫ్ గ్రాంట్స్‌తో రూ.15 లక్షల 60 వేలతో నూతనంగా నిర్మిస్తున్నటువంటి సిసి రోడ్డు పనులను శనివారం డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా సప్తశైల రాజేష్ మాట్లాడుతూ డోన్ పట్టణంలో ప్రతి వార్డును అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు. వార్డులలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి వార్డులో 30 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించామని,కొన్ని వార్డులలో ఇప్పటికే అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తి కాని వార్డులలో ప్రస్తుతం పనులు ప్రారంభిం చామని వాటిని కూడా త్వరలో పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కొట్రికె హరికిషన్, ఎస్ఎండి జాకీర్ హుస్సేన్,కౌన్సిలర్ శరత్,నంద్యాల జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతురెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామి రెడ్డి, మున్సిపల్ డిఈ రసూల్,ఏఈ సురేష్,ఇతీష్ లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

ఆత్మకూరులో మొబైల్ ఎక్స్ రే శిబిరం

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సేవా భారతి, శ్రీ అశ్విని హాస్పిటల్ కర్నూలు వారి సహకారంతో క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు ఉచితంగా మొబైల్ ఎక్స్-రే శిబిరాన్ని శనివారం నాడు నిర్వహిం చారు. మునిసిపల్ చైర్ పర్సన్ ఆసియా మారుఫ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కత్తిరించి శిబిరాన్ని ప్రారంభించారు. క్షయ వ్యాధి నిర్మూలనలో సేవా భారతి సంస్థ చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి బెంజురియన్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి, క్షయ వ్యాధి అనుమానితులకు సలహాలు సూచనలు అందించి చాతి ఎక్స్-రే తీయించారు. ఈ కార్యక్రమంలో మొత్తం అనుమా నితులకు అదించామని తెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ అనంతరం ఉచితంగా చికిత్స అందిస్తూ ప్రతినెల రూ.500 రోగి బ్యాంకు ఖాతాలో ఆరు నెలల పాటు పోషక ఆహార నిమిత్తం ప్రభుత్వం జమ చేస్తుందని ఆత్మకూ రు టీబీ యూనిట్ సూపర్వైజర్లు చెరుకు రవికుమార్, కె.పి మస్తాన య్య తెలిపారు. క్రమంలో బాబు, ల్యాబ్ సూపర్వై జర్ సౌజన్య రాణి, ఆర్‌డిటి సిబ్బంది, హెల్త్ అసిస్టె ంట్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్ రే కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ ఆసియా

ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో సంత గేటు స్కూల్ ఎంఈవో కార్యలయం నందు ఎంఈవో ఫైజున్నిసా బేగం ఆధ్వర్యంలో పదోన్నతి పొంది బదిలీ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి,ఎంపీపీ మురళీకృష్ణ రెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులను సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు జె.వి.ఆర్ శెట్టి, ఖాజా హుస్సేన్, రాజేశ్వరి, ప్రసాద్, దేవ ప్రకాష్, నరహరి, క్రిష్ణారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.